


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

గురువారం 01 జనవరి 2026

పేజీలు - 08

# భగ్గుమన్న రాయచోటి




**వైసిపి ఆధ్వర్యంలో ఆత్మఘోష ర్యాలీ**

**ప్రతి డిసెంబర్ 29ని బ్లాక్ డే గా భావిస్తాం**

**అడ్డంగా జీవోలు ఇచ్చి జిల్లాను ముక్కలు చేశారు**

**రాయచోటి జిల్లా కేంద్రంగా నిలబడితే ప్రాణత్యాగానికైనా సిద్ధం**

**జెఏసి ముందుకు వస్తే వారి వెంట నడుస్తాం**

**మంత్రి రాజీనామా చేస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతా**


**న్యాయ పోరాటాలకు సిద్ధం**

**వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిని మార్చి మదనపల్లె కేంద్రంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా బుధవారం నాడు రాయచోటి పట్టణంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు ఆత్మఘోష ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో వేలాది మంది వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాయచోటి ముద్దు మదనపల్లె వద్దు... అనే నినాదాలతో రాయచోటి పట్టణం మారుమ్రోగింది.

**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్:** ఈ శాంతియుత ర్యాలీలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ ర్యాలీ చెక్ పోస్ట్ శివాలయం నుంచి ప్రారంభమై బంగ్లా సర్కిల్ వరకు సాగింది. అనంతరం వైఎస్ ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ శతాబ్దాల నుంచి ఏ జిల్లాను రద్దు చేసిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల రెండు రోజుల ముందు ఇదే సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సాక్షిగా చంద్రబాబునాయుడు రాయచోటి జిల్లా కేంద్రంగా ఉంటుందని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నోటిఫికేషన్లో రాయచోటి ప్రాంత ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా జిల్లాను అడ్డంగా విభజించారని తెలిపారు. నియంకృత దేశాల్లో కూడా మనిషిని ఉరితీసేటప్పుడు చివరి కోరిక అడుగుతారు కానీ జిల్లా మార్పు విషయంలో ఉరి వేసి హత్య చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కాబట్టి డిసెంబర్ 29వ తేదీని బ్లాక్ డేగా రాయచోటి ప్రజలు భావిస్తామని తెలిపారు. క్యాబినెట్ సమావేశాల్లో జిల్లాను విచ్ఛిన్నం చేస్తున్నా ఒక్క మాట కూడా మాట్లాడకుండా భయటకు వచ్చి ముసలి కన్నీరు కార్చడం రాయచోటి ప్రాంత వాసులు చూశారన్నారు. ఆనాడు జగన్ మోహన్ రెడ్డి తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోవడంతో రాయచోటి ప్రజల అభీష్టం మేరకు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి జగన్ వెంట నడిచానని గుర్తు చేశారు. ప్రజలు జిల్లా కేంద్రం రాయచోటిని కోరుకుంటున్నారు నీకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే మంత్రి పదవికి రాజనీమా చేసి ప్రజల్లోకి రావాలన్నారు. అంతే కాకుండా ..మిగతా 2పేజీలో




## 2025 గుడ్ బై 2026కు స్వాగతం

### పలికేందుకు భారీ ఏర్పాట్లు ఉమ్మడి జిల్లాలో మొదలైన కళకళలాడుతున్న స్వీట్ దుకాణాలు, బేకరీలు




**కడప రూరల్, మేజర్న్యూస్:** మరి కొద్ది గంటల్లో 20 25 కు గుడ్ బై చెప్పేసి, 20 26 ఆంగ్ల నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రపంచవ్యాప్తంగా సిద్ధమయ్యారు. వేడుకలు, సంబరాలు, పార్టీలు చేసుకునేందుకు సిద్ధమయ్యారు. ఈరోజు కోసం ప్రతి ఒక్కరూ ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. కొత్త సంవత్సరం ప్రారంభం కాబో ఉందంటే చాలు ప్రతి ఒక్కరిలోనూ ఏదో తెలియని ఒక కొత్త అనుభూతి. ప్రధానంగా యువతలో జోష్ కనిపిస్తుంది. కడప జిల్లా నూతన సంవత్సర వేడుకలకు ముస్తాబు ..మిగతా 2పేజీలో

### ప్రొద్దుటూరు సబ్ రిజిస్టర్ ఆఫీసుల్లో

# స్టాంపు రైటర్ల దే హవా

**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** ప్రొద్దుటూరు సబ్ రిజిస్టర్ ఆఫీసుల్లో స్టాంపు రైటర్ల హవా కొనసాగుతోంది.వారి చెప్పు చేతుల్లోనే రిజిస్ట్రేషన్ జరుగుతూ.. లోఫీజు.. బయటి ఫీజు పేరుతో దగా చేస్తూ ఒక్కో ఫైల్కు ఒక్కో రేటు వసూలు చేస్తున్నారు. ప్రతి రిజిస్ట్రేషన్పై రూ.5-10 వేలకు పైగా అక్రమ వసూళ్లు చేస్తున్నారని అక్కడికి వచ్చే ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. వివరాల్లోకెళితే. ప్రొద్దుటూరు కడప జిల్లాలో జిల్లా కేంద్రం కడప తర్వాత అత్యంత ముఖ్యమైన పట్టణం. కాగా గత కొద్ది రోజుల నుండి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో స్టాంప్ రైటర్స్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ..మిగతా 2పేజీలో




**వారి చెప్పు చేతుల్లోనే రిజిస్ట్రేషన్**

**పలు రకాల ఫీజుల పేరుతో దగా... ఒక్కో ఫైల్కు ఒక్కో రేటు**

**ప్రతి రిజిస్ట్రేషన్పై రూ. 5-10 వేలకు పైగా అక్రమ వసూళ్లు**

**పట్టించుకోని సంబంధిత అధికారులు**

## నూతన సంవత్సరంలో సంతోషాలు వెల్లివిరియాలి

### ఎంపీపీ చల్లా గంగా దేవి వెంకట నారాయణ



**వేముల మేజర్‌న్యూస్:** 2026 నూతన సంవత్సరంలో వేముల మండలం లోని ప్రజల కి ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృద్ధి కలగాలని వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ఆకాంక్షించారు. బుధవారం ఉదయం వేముల మండలంలోని స్థానిక ఎంపీపీ నివాసం వద్ద ఎంపీపీ చల్లా గంగాదేవివెంకట నారాయణ మాట్లా డుతూ ఈ నూతన సంవత్సరంలో ఎంపీపీ నిధులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే విధంగా కృషి చేస్తామని ప్రతి గ్రామం లో ఎంపీపీ నిధులతో త్రాగునీటి సమస్య లేకుండా చేస్తామన్నారు.

## సామాజిక పింఛన్ల పంపిణీ



**తొండూరు మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీని బుధవారం ఉదయం ఏడు గంటల నుంచే ప్రారంభించారు. మండల పరిధిలోని గోటూరు గ్రామానికి చెందిన డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ అన్నారెడ్డి వెంకటలక్ష్మీ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. రేపు నూతన సంవత్సరం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును సచివాలయం సిబ్బంది పంపిణీ చేశారు౹ డిసెంబర్ నెలలో రెండు సార్లు ఫించన్లు పంపిణీ చేయడం ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కే దక్కించుకున్నారని ఆయన కొనియాడారు.

## ప్రొద్దుటూరు సబ్ రిజిస్టర్ ఆఫీసుల్లో స్టాంపు రైటర్ల దే హవా

(మొదటి పేజీ తరువాయి)

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్ల వ్యవస్థను 2002 మేలో ప్రభుత్వం రద్దు చేసింది. అయినా.. ఇప్పటికీ వారు లేనిదే ఏఒక్క డాక్యుమెంట్ కూడా సబ్ రిజిస్ట్రార్ టేబుల్‌పైకి చేరదు.. రిజిస్ట్రేషన్ జరగదు. ఒక్కో రిజిస్ట్రేషన్‌కు ఒక్కో రేటు. ప్రొద్దుటూరు సబ్ రిజిస్టర్.. స్టాంపు రైటర్ల మధ్య రహస్య ఒప్పందం వల్లలో ఫీజు.. బయటి ఫీజు పేరుతో అక్రమ వసూళ్లకు తెర తీశారు. ఒక డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌కు రూ.5-10 వేలకు పైగా అనధికారికంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి. ప్రొద్దుటూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో లంచం ఇవ్వకపోతే ఏ పనీ కాదని, రిజిస్ట్రేషన్లు కావాలంటే చేయి తడపాల్సిందే అనే ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి పనికీ ఓ రేటు కట్టి ముడుపులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ ఫీజుతోపాటు.. అధికారులకు అదనపు ఫీజు చెల్లించుకోవాల్సిందేనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెలా రూ.లక్షల్లో అక్రమార్జన సాగిస్తున్నా .. వారిపైన చర్యలు తీసుకోనే వారే కరువయ్యారని ప్రజల నుండి ఆగ్రహం వెల్లు వెత్తుతోంది. పేద, మధ్యతరగతి ప్రజలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లడానికి భయపడుతున్నామంటున్నారు. ఇప్పటికైనా అవినీతి నిరోధక శాఖ అధికారులు స్పందిస్తారా..? లేదంటే కలపగిచ్చి చూస్తారా..? అన్నది వేచి చూద్దాం..

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ పేద బడుగు బలహీన వర్గాల వారికి అండగా టిడిపి నియోకవర్గ నేత మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజక వర్గ ఇన్చార్జి యువనేత కొణిరెడ్డి రితీష్ కుమార్ రెడ్డిల ఆదేశాల మేరకు కలసపాడు లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని గత ప్రభుత్వం కంటే నేటి అధికార టిడిపి ప్రభుత్వం ముందంజలో ఉందని తెలుగుదేశం పార్టీ నాయకుడు యువకుడు గ్రామ కమిటీ చైర్మన్ బుస్కె శ్రావణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్య క్రమంలో సచివాలయ సిబ్బంది, పాల్గొని లబ్ధిదారులందరికీ అందుబాటులో ఉండి వారికి పంపిణీ చేయాల్సిన పెన్షన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గోపవరపు వెంకట్రాంరెడ్డి టిడిపి నాయకులు సలీం నారాయణ సుబ్బారావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భగ్గుమన్న రాయచోటి..!

(మొదటి పేజీ తరువాయి)





రాజీనామా చేస్తే నేను శాశ్వితంగా రాజకీయాల నుంచి వైదొలుగుతానని తెలిపారు. అంతేకాకుండా రాయచోటి జిల్లా కేంద్రంగా నిలబడుతుందంటే నేను ప్రాణ త్యాగానికి అయిన సిద్ధమని తెలిపారు. సోషియల్ మీడియాలో పోస్టులు పెడితే బెదిరిస్తున్నావు నీ బెదిరింపులకు ఎవ్వరు బయపడరని గుర్తు చేశారు. మంత్రి విఛక్షణ కోల్పోయి మాజీ మంత్రి రాజగోపాల్‌రెడ్డిని, దివంగత పాలకొండాయుడును, మాజీ ఎమ్మెల్యేలు రమేష్ కుమార్‌రెడ్డిని, మోహన్‌రెడ్డిని బూతులు తిడుతున్నావని తెలిపారు. బూతులు మాకు వస్తాయని గుర్తు చేశారు. ప్రజల మనోభావాలను తెలుసుకోకుండా సిఎం మాటలు విని క్యాబినెట్లో సంతకాలు చేసి అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని అడ్డుగోలుగా తరలించారన్నారు. జిల్లా కేంద్రం మార్పు పై న్యాయ స్థానాలను ఆశ్రయిస్తామని తెలిపారు. అంతే కాకుండా నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు తెలిపారు. అంతే కాకుండా జెఏసి సభ్యులు ముందుకు వస్తే వారి వెంట నడుస్తామని గుర్తు చేశారు. లేకుండా వారు ఏ కార్యచరణ రూపొందిస్తే వారి ప్రకారం నడుస్తామని తెలిపారు. అనంతరం వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాను మూడు ముక్కలుగా చేసి ఒక ముక్క తిరుపతిలో మరో ముక్క కడపలో రాయచోటిని మదనపల్లెలో కలపడం ఎంత వరకు న్యాయం అన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండరు అనే దానికి ఇదే నిదర్శనం అన్నారు. ఎన్ని కల ముందు రాయచోటిలో జరిగిన బహిరంగ సభలో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి ఉంటుంది, ఇ ది నా మొదటి హామీ చెప్పడం జరిగిందన్నారు. ఇంత కన్నా దౌరగ్యేం మరొకటి ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు సిఎంకు కుడి, ఎడమ భుజాలుగా ఉన్న వారు ఎందుకు చెప్పలేక పోయారని ప్రశ్నించారు. సవాల్లు విసరడం కాదు మంత్రి రాజీనామా చేసి ప్రజల మద్దతు సంపాధించండి మొనగాళ్లు అయితే అని సూచించారు. జిల్లాను తీసివేసినందుకు కడప ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 11 స్థానాల్లో అభ్యర్థులను రాజీనామాలు చేసి ఎన్నికలకు పోదాముని సూచించారు. ఈ ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 2025 గుడ్ బై.. 2026కు స్వాగతం..

(మొదటి పేజీ తరువాయి)



అవుతుంది. డిసెంబర్ 31 బుధవారం కావడంతో ఏడాది వీడుకోలు హడావిడి మొదలైంది. పాత ఏడాదికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి కొద్ది గంటల్లోనే 20 26 నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టేందుకు ఉవిల్లు పడుతున్నారు. డిసెంబర్ 31 కి గుడ్ బై చెప్పి నూతన సంవత్సర వేడుకలను ఎలా సెలబ్రేట్ చేసుకోవాలి అనే దానిపై ప్లానింగ్ చేసుకుంటున్నారు. ప్రధానంగా యువత స్నేహితులతో కలిసి ఇలా పార్టీలు చేసుకోవాలి, డిసెంబర్ 31 రాత్రి ఎక్కడ గడపాలి, ఎక్కడ సెలబ్రేషన్ నిర్వహించాలి వంటి వాటిపై దృష్టి పెట్టారు. మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు ఎవరికి వారు సంబరాల అంచనాల్లో ఉన్నారు. మద్యం ప్రియులు బార్లు, రెస్టారెంట్లు, హోటళ్ల వైపు పరుగులు పెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే హోటల్ గదులు, రెస్టారెంట్లు ప్రత్యేక వసతి గదులను బుక్ చేసుకుని 20 25 ఏడాదికి ఘనంగా వీడ్కోలు పలికేందుకు ఏర్పాటు చేసుకున్నారు. వీరి కోసం పలు ప్రాంతాల్లో బార్లు, రెస్టారెంట్లు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించాయి. ప్రత్యేక డిస్కౌంట్లు, వన్, ప్లస్ ,వన్ బిరియాని అందుబాటులోకి తెచ్చాయి. నగరంలో చాలా రెస్టారెంట్లు బిర్యానీ ఆఫర్ అమ్మకాలపై ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. మరోవైపు మద్యం అమ్మకాలు కూడా రెండు రోజులుగా జోరందుకున్నాయి. మద్యం ప్రియులు కొనుగోలుకు ఎగబడుతున్నారు. బార్లు, వైన్ షాపుల వద్ద సందడి కనిపిస్తుంది. నగరంలో బ్యాకరీలు, తీపి దుకాణాలు కళకళలాడుతున్నాయి. ప్రత్యేకంగా స్వీట్లు, కేకులు తయారీలో నిమగ్నమయ్యారు. డిసెంబర్ 31కి ప్రతి ఒక్కరూ కేక్ కట్ చేసి అర్ధరాత్రి 12 గంటలకు నూతన సంవత్సరానికి స్వాగతం పలకనున్నారు. దీనికోసం బేకరీ దుకాణాలు అందమైన కేకులు తయారు చేసి, తక్కువ ధరకు విక్రయాలు చేస్తూ కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నారు. ప్రముఖ బేకరీలన్నీ ప్రత్యేక ఆఫర్లతో కౌంటర్లు ఏర్పాటు చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. ఎక్కడ చూసినా పలు చోట్ల బేకరీ దుకాణాలు పలు రకాల కేక్లను విక్రయానికి ఉంచగా, కొనుగోలుదారులతో బేకరీ దుకాణాలు కొనుగోలుదారులతో సందడిగా మారింది. హోటల్లు, స్వీట్ షాపులు ఎవరికి వారు వారికి తోచిన విధంగా ఆఫర్లతో న్యూ ఇయర్ సంబరాల్లో పాలుపంచుకుంటున్నారు. మరికొందరు కొత్త ప్రదేశాలకు వెళ్లి స్నేహితులు, కుటుంబ సభ్యులతో కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆనవాయితీగా మార్చుకున్నారు. అయితే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ కొన్ని ఆంక్షలు విధించింది. మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్లపై సెలబ్రేషన్స్ పేరుతో మిత్రులకు ఇబ్బందులు గురి చేయడం, ఘర్షణలకు పాల్పడడం వంటి వాటిపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం విధించిన గడువు లోపే బార్లు, రెస్టారెంట్లు మూసివేయాలని పోలీసులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొత్త సంవత్సరం భక్తుల ఇష్ట దైవాలను దర్శించేందుకు దేవాలయాల నిర్వాహకులు రాత్రి ఒంటిగంటకు స్వామి దర్శన భాగ్యం కల్పించనున్నారు. ఇష్ట దైవాలను భక్తులు దర్శించి, తరించనున్నారు.ఏది ఏమైనప్పటికీ కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టేందుకు అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## రీ సర్వే పాస్ పుస్తకాలు పంపిణీ



**తొండూరు మేజర్‌న్యూస్:** మండలంలోని సైదాపురం,జాలపర్తి సంబంధించిన పాస్ పుస్తకాలు జనవరి 02 నుంచి రీ సర్వే పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తహసిల్దార్ బి రామచంద్రుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు౹ జనవరి రెండో,మూడో తేదిలు రెండు రోజులపాటు సైదాపురం గ్రామంలో ప్రాథమిక స్కూల్లో గ్రామసభ నిర్వహించి రీ సర్వే జరిగిన 554 ఈపాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేసిన పామూరి బాలిరెడ్డి

**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని రాజుపాలెం గ్రామపంచాయతీ లో టిడిపి నాయకులు పామూరి బాలిరెడ్డి కొత్త సంవత్సరానికి ఒక్కరోజు ముందే వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాజుపాలెం సచివాలయా పరిధిలో . నూతన సంవత్సరంలో వృద్ధులు ఉత్సాహంగా సంతోషంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మండల నాయకులు పామూరి బాలిరెడ్డి సచివాలయ సిబ్బంది కలిసి వ ృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర కానుకగా ముందస్తు పెన్షన్ పంపిణీ

### 11వ డివిజన్ టిడిపి ఇన్చార్జి జి.ఎస్.శ్రీనివాసరాజు



కడప క్రైమ్ మేజర్ న్యూస్ :సాధారణంగా ప్రతి నెలా 1వ తేదీన ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను, జనవరి 1, 2026 నూతన సంవత్సరం సెలవు దినం కావడంతో ప్రభుత్వం ఒక రోజు ముందుగానే బుధవారం లబ్ధిదారులకు అందజేసింది.ఇందులో భాగంగా కడప నగరంలోని మృత్యుంజయ కుంట 11వ డివిజన్ ఇన్చార్జి జి.ఎస్ శ్రీనివాసరాజు 218 బూత్ ఏరియా సాయిబాబా గుడి వీధిలో జరిగిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో 218 బూత్ కన్వీనర్ జి వేణుగోపాల్, సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొని లబ్ధిదారుల నివాసాలకు స్వయంగా వెళ్లి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, పింఛన్ నగదును అందజేశారు.ముందే పెన్షన్ చేతికి అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ఇంటి ముంగిటకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తుండడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని దీంతో రాబోయే రోజుల్లో కడప నగరపాలక సంస్థ కు జరిగే ఎన్నికలలో విజయ దంక మోగించడం తధ్యమని ఆయన జోష్యం చెప్పారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మృత్యుంజయ కుంట పూర్తిస్థాయిలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేదని తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుంటలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని శ్రీనివాసరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు జి చంద్ర రాజు, విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్ జాయింట్ రిప్లేస్మెంట్ సర్జన్ డా.జహంగీర్ బాషా సేవలు అభినందనీయం

### జె.వి.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.తాహిర్ టిడిపి నగర అధ్యక్షులు మన్సూర్ అలీ



**కడప టౌన్, మేజర్న్యూస్:** కడప నగరంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న జే బి హాస్పిటల్ నందు మంగళవారం జనవికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్ఎండి తాహిర్ ఆధ్వర్యంలో హైదరాబాద్లో నిర్వహించిన రోబోకాన్ 3.0 సదస్సులో ఉత్తమ ప్రతిభను చాటి కడప జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చిన డాక్టర్ జహంగీర్ బాషాని సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెవిఎస్ఎస్ రాష్ట్ర సలహాదారుడు కె వి రమణ, రాష్ట్ర కన్వీనర్, టిడిపి నగర అధ్యక్షులు పి.మన్సూర్ అలీ ఖాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు, అబ్దుల్ వాజీద్ తదితరులు పాల్గొని వారు మాట్లాడుతు క్లిష్టమైన రోబోటిక్ కీళ్ల మార్పిడి సర్జరీలను సులువుగా చేసే విధానంను కనుకున్న మొదటి వ్యక్తి డాక్టర్ ఎస్.జహంగీర్ బాషా వారి సేవలను గుర్తించి మా జన వికాస్ సేవా సమితి ఆధ్వర్యంలో ఉత్తమ వైద్యుడు అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. మహా నగరాలలో చేసే ఆపరేషన్ లు మా జిల్లా లో ఇప్పటికే 650 ఆపరేషన్ సులువుగా చేసి విజవంతంగా పూర్తి చేయడం కడప జిల్లాకే గర్వకారణం. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందియాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవ జీవన్ వృద్ధాశ్రమం అధినేత రాజశేఖర్, సంస్థ సభ్యులు సాధాక్ హుస్సేన్,షేక్ బాసీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ విద్యుత్ ఉత్పత్తిలో అగ్రగామి

### టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

**కడప రూరల్, మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సౌర విద్యుత్ ఉత్పత్తిలో దేశంలోని రాష్ట్రాలలో అగ్రగామిలో ఉందని, మిగులు విద్యుత్తును ఇతర దేశాలకు అమ్మే పరిస్థితిలో ఉన్నామని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి చెప్పారు. ద్వారకా నగర్ లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒకటిన్నర సంవత్సర పాలనలో దాదాపు 20 లక్షల కోట్లు పెట్టుబడును తెచ్చేందుకు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు ఫేస్ వ్యాల్యూ తో రాష్ట్రానికి వచ్చి పరిశ్రమలు స్థాపించేలా, పెట్టుబడిదారులకు పరిశ్రమల స్థాపనకు కావాల్సినవి కల్పించి, ప్రోత్సహించి నమ్మకాన్ని కలిగిస్తున్నారు. అందులో భాగంగానే విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు అవుతుందని అన్నారు. యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగే పరిస్థితి కనపడుతుందన్నారు. హంద్రీనివాను పూర్తిస్థాయిలో లైనింగ్ చేసి కృష్ణా జలాలను రైతాంగానికి అందిస్తామన్నారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో ఐదేళ్లు మూడు ముక్క లాట ఆడిందని విమర్శించారు. 29 రాష్ట్రాలలో ఏపీలోనే పెన్షన్ ఎక్కువ ఇవ్వడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతూ లబ్ధిదారులు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసింది వైసీపీఅని, ప్రైవేట్, పబ్లిక్, పార్ట్నర్ (పిపిపి) తో కేంద్రం నేషనల్ హైవే లను పూర్తి చేయలేదా అని ప్రశ్నించారు. వైసిపి కోటి సంతకాల కార్యక్రమం ఇండ్లలో మీకు మీరుగా చేసుకున్నది మాకు తెలియదా, ఆ సంతకాల పేపర్లు వచ్చే భోగిమంటల్లో వేసుకోవాలన్నారు. అవినీతితో కోట్లు కొల్లగొట్టడానికే వైసీపీ అధికారంలోకి వచ్చి, అదే పాలన సాగించిందని, వైసిపి పాలనను తప్పుపట్టారు. మరింత అభివృద్ధికి ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. చంద్రబాబు, లోకేష్ తనపై నమ్మకంతో



12 ఏళ్లు జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పిస్తే, ఎంతో అంకితభావంతో పనిచేశానని, జగన్ సొంత నియోజకవర్గంలో టిడిపి కార్యాలయాన్ని ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. 20 సంవత్సరాల తర్వాత కడపలోపార్టీ జెండా రెపరెపలాడింది అన్నారు. 20 29న తిరిగి టిడిపి దేలుపని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పొలిట్ బ్యూరోగా అవకాశమిచ్చిన అధినేత చంద్రబాబు, యువ నేత నారా లోకేష్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా నియమింపబడ్డ భూశేష్ సుబ్బరామిరెడ్డికి అన్ని విధాల సహకరిస్తామన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్ వితరణ



**తొండూరు మేజర్న్యూస్ :** రేనాటి చంద్రుడు, అపర దానకర్ణుడు అయిన కర్నూలుకు చెందిన కీర్తిశేషులు బుడ్డా వెంగల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా దీనబంధు వికలాంగుల సేవా సమితి అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి గారు తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ రైటింగ్ ప్యాడ్స్ వితరణగా అందజేశాడు వీటితోపాటు వచ్చే పదవ తరగతి ఫలితాలలో మొదటి ద్వితీయ తృతీయ స్తానాల్లో నిలిచేవారికి పదివేల రూపాయల నగదు బహుమతి ప్రకటించాడు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ పాల్గొని దాతలు అందించిన సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించాడు ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు జనార్దన్ రెడ్డి వంటి దాతలు చేసిన దాతృత్వం వెలకట్టలేనిదని ఇంకా ఇలాంటి దాతలు ముందుకు వచ్చి పాఠశాలకు సహాయం చేసి పాఠశాల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనాధవృద్ధులకు అన్నదానం

### సంగా రఘునాథ్



వేంపల్లె, మేజర్న్యూస్: స్థానిక పాత గండి రోడ్డులోని మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అనాథవృద్ధులకు అన్నదానం నిర్వహించినట్లు సంగా రఘునాథ్ వెల్లడించారు. బుధవారం సంగా పుల్లయ్య 9వ వర్ధంతి సందర్భంగా అన్నదానం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంగా రఘునాథ్ మాట్లాడుతూ తన తండ్రి వర్ధంతిని అనాధవృద్ధుల మధ్య నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి సమాజంలోని నిరాశ్రయుల పట్ల బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు, రెవిన్యూ సిబ్బందికి - నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తహసీల్దార్ శ్రీవాణి..




**వల్లూరు మేజర్న్యూస్ :** మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి తహసీల్దార్ శ్రీవాణి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు, రెవెన్యూ శాఖ సిబ్బంది ప్రజలకు మరింత బాధ్యతా యుతంగా, నిబద్ధతతో సేవలందిస్తూ ప్రభుత్వానికి, శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు, ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు, కొత్త సంవత్సరంలో ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మండల అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని తెలిపారు, ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ, ప్రజా ప్రతినిధులకు రెవెన్యూ సిబ్బందికి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు..

## డబ్బులు విషయంపై ఘర్షణ



**పులివెందుల మేజర్న్యూస్:** పులివెందుల పట్టణంలోని అంబక పల్లె రోడ్డు హెచ్డిఎఫ్సి బ్యాంక్ సమీపంలో ఇద్దరు వ్యక్తులపై మరో ఇద్దరు వ్యక్తులు రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితులు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డులో మెకానిక్ నడుపుతున్న రాజా దగ్గర నుంచి భాస్కర్ అనే వ్యక్తి ఐదు లక్షల రూపాయలు ఏడాది క్రితంఅప్పు తీసుకున్నాడు. అలాగే పులివెందుల చెందిన మహేశ్వర్ రెడ్డి అనే వ్యక్తి నుంచి నాగరాజ అనే వ్యక్తి ఏడాది క్రితం 30 లక్షల రూపాయలు అప్పు తీసుకున్నాడు. అప్పటినుంచి ఇద్దరు కనిపించకపోవడంతో అనే క మార్లు పెద్దమనుషులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ ఇప్పటివరకు డబ్బులు ఇవ్వలేదు. గురువారం పట్టణంలోని హెచ్డిఎఫ్సి బ్యాంక్ సమీపంలో నాగరాజు భాస్కర్లు ఉన్నారని మెకానిక్ రాజాకు మహేశ్వర్ రెడ్డి కు సమాచారం తెలియడంతో వారు ఇరువురు హెచ్డిఎఫ్సి బ్యాంక్ సమీపంలో ఉన్న నాగరాజు భాస్కర్ దగ్గరికి వెళ్లి డబ్బులు ఇవ్వాలని అడగగా. వారు మమ్మల్ని డబ్బులు అడుగుతారా అంటూ రాళ్లతో దాడి చేసి చొక్కాలు చించారు. దాడిలో మెకానిక్ రాజాకు మహేశ్వర్ రెడ్డి తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితులు పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్లో సిఐ సీతారామరెడ్డికి ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## రెడ్డిపల్లిలో వీధి దీపాల మరమ్మతులు



పుల్లంపేట, మేజర్ న్యూస్ : పుల్లంపేట మండలం రెడ్డిపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎల్లయ్య ఆధ్వర్యంలో వీధి దీపాలకు మరమ్మత్తులు చేశారు. నూతన సంవత్సరం సంక్రాంతి సందరరేగా పంచాయతీకి విచ్చేసే అనేకమంది ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పంచాయతీలో పారిశుధ్యంతోపాటు విద్యుత్ దీపాల మరమ్మత్తులు నిర్వహించారు. ఈ సందరరేగా సర్పంచ్ ఎల్లయ్య మాట్లాడుతూ రెడ్డిపల్లి పంచాయతీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్తులో రెడ్డిపల్లి పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మదనపల్లె జిల్లాకు అన్నమయ్య పేరును అంగీకరించం

**- వాగ్గేయకారుడు అన్నమయ్యను గౌరవిస్తాం**

**- ముస్లిం ఐక్యవేదిక ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు డాక్టర్ ఎస్.కె బాషా**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : తాళ్లపాక అన్నమాచార్యులు (అన్నమయ్య) తెలుగు సాహితీ చరిత్రలో అత్యంత విశిష్టమైన స్థానాన్ని కలిగిన వాగ్గేయకారుడు,గొప్ప కవి,విష?భక్తుడని అయితే మదనపల్లి ప్రాంతాని కంటే తాళ్లపాక ప్రాంతంలో అయన పేరును ఇనుమడింప చేస్తే గొప్పగా ఉంటుందని ముస్లిం ఐక్యవేదిక అన్నమయ్య,కడప జిల్లాల అధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.భాష పేర్కొన్నారు.బుధవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మదనపల్లె ప్రజలు దశాబ్దాల కాలంగా మదనపల్లి జిల్లా కోసం పోరాటాలు చేసిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించి గౌరవించాలని కోరారు.అలాగే మదనపల్లి ప్రజల ఆకాంక్షను,మనోభావాలను గౌరవించి మదనపల్లి పేరుతోనే మదనపల్లి జిల్లాను ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా కేంద్రంగా మదనపల్లెను ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.అయితే అన్నమయ్య జిల్లా పేరునే కొనసాగించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ నిర?యం పట్ల ప్రజలు ఎవరు సంత ృప్తిగా లేరని,దీనిపై ప్రభుత్వం పునరాలోచించి,గతంలో ఇచ్చిన హామీ మేరకు మదనపల్లి జిల్లాగానే పేరును ప్రకటించాలని డిమాండ్ చేశారు.అప్పుడే ప్రభుత్వ నిర?యాన్ని ప్రజలు హర్షిస్తారని పేర్కొన్నారు.ప్రజల మనోభావాలను గౌరవించకపోతే ప్రభుత్వం పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక నాయకులు సమీరుద్దీన్,ఖాదర్ బాషాలు పాల్గొన్నారు.

## ముందుగానే పింఛనుదారుల్లో వెల్లివిరిసిన ఆనందం



రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్. రైల్వే కోడూరు మండలంలో నారాయణ రాజు పోడు గ్రామంలో పేదలకు సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక టిడిపి నాయకులు పందేటి వెంకట రామరాజు ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పేదల సేవలో ఈ కార్యక్రమంలో భాగంగా మన ప్రభుత్వం చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో బుధవారం చుట్టు పక్కల గ్రామాలైన వెంగమరాజుపోడు, నారాయణ రాజు పోడు ,హరిజనవాడ, అరుంధతి వాడ, గిరిజన ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. రైల్వే కోడూరు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి , కుడా చైర్మన్ ముక్కా రూపా నంద రెడ్డి ఆదేశాలతో మండలంలోని నారాయణ రాజు పోడు పరిసర ప్రాంతాల్లో అందించామని ఆయన అన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం ఒక్కరోజు ముందుగానే పేదల సేవలో భాగంగా పింఛన్లు అందడంతో అన్ని రకాల లబ్ధిదారుల్లో ఆనందం వెల్లి విరిసిందన్నారు. వికలాంగులకు 6వేలు,డయాలసిస్ చేసుకున్న వారికి 10వేల రూపాయలు, పెరాలసిస్ వంటి దీరె కాలిక వ్యాధులతో పూర్తిగా మంచం పైనే విశ్రాంతి తీసుకుంటున్న వారికి 15 వేల రూపాయల చొప్పున పంపిణీ చేయడం మనదేశ చరిత్రలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సువర? అధ్యాయం లిఖించి పేదల మనసుల్లో ఆరాధించబడుతున్నారని చెప్పారు. టిడిపి నాయకులు పందేటి వెంకట రామరాజు తో పాటు సచివాలయం 2 కు సంబంధించిన స్టాప్ రమణ, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో పించను పంపిణీ చేసిన నల్లారి

**వృద్ధులు వితంతువుల కళ్ళల్లో ఆనందం చూడడమే కూటమి పార్టీ లక్ష్యం**



**పీలేరు మేజర్‌న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం ఒకరోజు ముందుగానే పండగ వాతావరణంలా పంపిణీ చేయడం, లబ్ధిదారుల కళ్ళల్లో అంతులేని ఆనందం చూడటం, వారి ఆశలు ఆకాంక్షలు నెరవేర్చడమే కూటమి పార్టీ ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా కలికిరి పట్టణం బీడీ కాలనీలో ఉదయం ఆరు గంటల నుండి సంబంధిత అధికారులు సచివాలయ సిబ్బంది తోపాటు "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. రేపు ఒకటవ తేదీన నూతన సంవత్సరం ప్రారంభం కావడంతో ఒకరోజు ముందే లబ్ధిదారులకు కానుకగా పించను అందజేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర?యం తీసుకున్నట్లు తెలిపారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం మన రాష్ట్రంలో అమలు చేయడం, వృద్ధులు, వితంతువులను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ఈరోజు సాయంత్రం లోగా లబ్ధిదారులకు పించను పంపిణీ పూర్తిచేయాలని అందుబాటులో లేని లబ్ధిదారులకు రెండవ తేదీ పూర్తిగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు నల్లారి చంద్రకుమార్ రెడ్డి, కలికిరి మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, కూటమి నాయకులు, అనుబంధ సంఘాలు, మహిళలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో ప్రతిఇంటికి సంక్షేమ ఫలాలు

**- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి**

**- 14వ వార్డులో పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ**



మదనపల్లె,మేజర్ న్యూస్ : సూపర్ సిక్స్ పథకాలతో ప్రతిఇంట సంక్షేమం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.14 వార్డులో స్థానిక టిడిపి నాయకులు,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరై పెన్షన్లను అందజేశారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివ ృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంతో వ ృద్ధులు,వితంతువులు,దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని ఆయన వెల్లడించారు.అనంతరం నాగూర్ వలి మాట్లాడుతూ ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్ అందడంతో వారి కుటుంబాలలో నూతన సంవత్సరం ఆనందం ఉప్పొంగిందన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాలనలో నియోజకవర్గం అభివ ృద్ధి పథంలో పయనిస్తోందని,జిల్లా ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఆయన పేరు మదనపల్లి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు.ఆయన నాయకత్వంలో భవిష్యత్తులో మదనపల్లి జిల్లా అభివ ృద్ధిలో సరికొత్త పుంతలు తొక్కుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అటు పెన్షనర్లకు ఇటు మదనపల్లి ప్రజలకు ఒకరోజు ముందుగానే నూతన సంవత్సరం వచ్చిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు టిడిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన ఆర్.జె.వెంకటేష్



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటైన వేళ కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో పట్టణంలో విజయోత్సవ ర్యాలీకి హాజరైన పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి ఆర్ అండ్ బి బంగ్లా నందు టిడిపి రాజంపేట పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ శాలువాతో ఘనస్వాగతం పలికారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి పలు అంశాలపై చర్చించారు.ఈ సందరరేగా కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు నియోజకవర్గాల ప్రజల మనోభావాలను గౌరవించి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మదనపల్లి జిల్లాను ఏర్పాటు చేసిందన్నారు.గత వైసిపి ప్రభుత్వం చేతకాని విధానాలతో జిల్లాల విభజన అస్తవ్యస్తంగా జరిగిందని,వాటిని సరిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాల పునర్విభజనపై మంత్రివర్గం ఉపసంఘం ఏర్పాటు చేసి ప్రజల నుండి అభ్యంతరాలు స్వీకరించిందన్నారు.మదనపల్లి జిల్లా ఏర్పాటుకు కొన్నివేల సంఖ్యలో వినతులు రావడంతో మదనపల్లి జిల్లా ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం మదనపల్లి జిల్లాను చేశారని కావున కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం ఆర్.జె.వెంకటేష్ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.కూటమి పార్టీలే కాకుండా ప్రజా సంఘాలు,స్వఛరేద సేవా సంస్థలు పెద్దఎత్తున గళం వినిపించాయన్నారు.ప్రస్తుత పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నాలుగు నియోజకవర్గాల్లో సభలు ఏర్పాటు చేసి మదనపల్లి జిల్లా ఆవశ్యకతను ప్రజలకు వివరించారని కొనియాడారు.అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా అసెంబ్లీలో మదనపల్లి జిల్లా కోసం తనగళం వినిపించారన్నారు.ఏది ఏమైనాప్పటికీ నూతన సంవత్సరం 2026లో మదనపల్లి జిల్లా కేంద్రంగా పాలన ప్రారంభం అవుతుండడంతో ఇక్కడ ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,జ్ఞానాంబిక విద్యా సంస్థల చైర్మన్ రాటకొండ గురుప్రసాద్,ఓం ప్రకాష్,పూల మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం

**టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి**



రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా రాఘవ రాజుపురంలో బుధవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి నియోజకవర్గం ఐదు మండలాల నుంచి హాజరైన సందరరేగా వారి వినతులను స్వీకరించి తక్షణ పరిష్కార దిశగా అడుగులు వేస్తోందని నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జీ ,కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.ఈ ప్రజా దర్బార్‌లో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు తమ సమస్యలను నేరుగా ముక్కా రూపానంద రెడ్డి ద ృష్టికి తీసుకువచ్చారు. వారి సమస్యలను శ్రద్ధగా విన్న వెంటనే ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందరరేగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే ప్రజా దర్బార్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆకేపాటి సుకుమార్ రెడ్డి తో పాటు మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం,మౌలా కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## విశ్రాంత పెన్షనదారుల జీవన ప్రమాణ పత్రాలను సమర్పించుటలో సహకరించాలి



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** విశ్రాంత పెన్షన్ దారుల జీవన ప్రమాణ పత్రాలను సమర్పించడంలో సహకరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వపెన్షన్ దారుల సంఘం రాజంపేట తాలూకా అధ్యక్షులు పిల్లి పిచ్చయ్య సబ్ -ట్రెసరి సహాయ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎ. టి. ఓ మాట్లాడుతూ జనవరి 1వ తేది నుండి ఫిబ్రవరి ఆఖరికి పెన్షనదారులు జీవన ప్రమాణపత్రాలు సమర్పించు ట కు సిబ్బంది సహకారం తప్పనిసరిగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందరరేగా ఇరువురూ పెన్షన్ దారులందరికీ నూతన శుభాకాంక్షలు తెలిపారు.

## నరసరాంపేటలో కొండేటి మురళీ పార్థివదేహానికి నివాళులర్పించిన బత్యాల



రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు పట్టణం నరసరాంపేట నివాసి కొండేటి మురళీ ఆకస్మికంగా మ ృతి చెందగా బుధవారం వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో పాల్గొన్న రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు కొమ్మ శివ



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో ఈరోజు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు సచివాలయ సిబ్బంది పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు కొమ్మ శివ నూతన సంవత్సరం సందర్భంగా ఒకరోజు ముందే పెన్షన్ల పంపిణీ .ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వృద్ధులకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం

## ముందస్తు పింఛన్ల పంపిణీ



రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ : రాజంపేట టోన్ నూనె వారి పల్లి14,15 వార్డుల్లో ముందస్తు పింఛన్లు పంపకాన్ని నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాజంపేట ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికారి ప్రతినిధి దొంతం శివ, కాకతీయ సంఘం కమ్మ అధ్యక్షుడు గొల్లపూటి శివ నాయన చౌదరి ఆదేశాల మేరకు బుధవారం ఉదయం నుంచి వార్డులలో సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ పొన్న రాయుడు, ఏనుగుల వంశి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక కన్‌స్ట్రక్షన్ నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్:** రాయచోటి కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రముఖ భవన నిర్మాణ సంస్థ వినాయక కన్ స్ట్రక్షన్ నూతన సంవత్సర క్యాలెండర్లను గండబోయినపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారా యణ రెడ్డితో పాటు ఆలయ కమిటీ సభ్యుల చేతుల మీదుగా ఘనంగా జరిగింది. ఈ సందరరేగా ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారా యణ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సత్తెమ్మ తల్లి ఆశీస్సులతో వినాయక కన్ స్ట్రక్షన్ భవన నిర్మాణ సంస్థ నిరంతర అభివ ృద్ధి సాధిస్తూ, వినియోగదారులకు మరియు భవన యజమానులకు నాణ్యమైన సేవలు అందించి మరింత విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. భవన నిర్మాణ రంగంలో విశ్వసనీయత, నాణ్యతతో మంచి గుర్తింపు పొందిన ఈ సంస్థ మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం వినాయక కన్ స్ట్రక్షన్ భవన నిర్మాణ సంస్థ ప్రొప్రైటర్ కె.బాలక ృషా?రెడ్డి (బాబురెడ్డి) ని ఆలయ కమిటీ సభ్యులు పూలహారంతో సత్కరించి శాలువా కప్పి, అమ్మవారి చీరను బహూకరించి ఘనంగా సన్మానించారు. అలాగే వినాయక కన్స్ట్రక్షన్ సంస్థ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి ని మరియు ఆలయ కమిటీ సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా వినాయక కన్ స్ట్రక్షన్ ప్రొప్రైటర్ కె. బాలక ృషా?రెడ్డి (బాబురెడ్డి) మాట్లాడుతూ శ్రీ సత్తెమ్మ తల్లి క ృపతోనే తమ సంస్థ ఈ స్థాయికి ఎదిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా నాణ్యత, సమయపాలన, వినియోగదారుల సంత ృప్తే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. సమాజ సేవా కార్యక్రమాల్లో భాగస్వాముల మవడం తమ సంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. కార్యక్రమం మొత్తం భక్తి భావంతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# నూతన సంవత్సరం - 2026 సరికొత్త కాంతులు తీసుకురావాలి

### - మదనపల్లి కేంద్రంగా అన్నమయ్యజిల్లా అభివృద్ధి పథంలో నడవాలి - నటుడు,సినీ నిర్మాత అప్పినపల్లి భాస్కరాచారి ఆకాంక్ష



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెని ప్రకటించడం,అదే సమయంలో నూతన సంవత్సరం-2026 ప్రారంభం కావడం పట్ల సినీనిర్మాత,నటుడు,అఖిల భారత విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు,స్వర?కారుల సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి హర్షం వ్యక్తం చేస్తూ జాతీయ,రాష్ట్ర,మదనపల్లి ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.2026లో జిల్లా కేంద్రంగా మదనపల్లి ఆవిరాివేం కావడంతో నూతన శోభ,కొత్త ఉత్సాహాన్ని నింపడంతోపాటు ?మదనపల్లి ప్రజల దశాబ్దాల కల అన్నమయ్య జిల్లా కేంద్రంగా నెరవేరిందన్నారు.నూతన సంవత్సర కానుకగా మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి క ృతజ్ఞతలు తెలిపారు.కొత్త ఏడాది ప్రారంభం కావడంతోపాటు,పాలనా పరమైన ఈ చారిత్రాత్మక నిర?యం మదనపల్లి మణిహారంలో మరో మైలురాయిగా నిలిచిందన్నారు.జనగణ మనను ఆంగ్లంలోకి అనువదించిన చారిత్రక నగరంలో సరికొత్త ప్రస్థానం,టమాటా మార్కెట్‌కు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మదనపల్లికి ఇప్పుడు జిల్లా కేంద్రం హెూదా,దక్కడం పట్ల ప్రజలు,ప్రజా ప్రతినిధులు,విద్యావంతుల నుండి హర్షం వ్యక్తం అవుతోందన్నారు.జిల్లా కేంద్రం కావడం వలన జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు అన్నిరంగాల్లో అభివ ృద్ధి చెందగలవని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ నిర?యంతో మౌలిక సదుపాయాలు మెరుగు పడి,విద్యా,వైద్య రంగాల్లో మదనపల్లి అగ్రగామిగా నిలుస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రంగా మారడంతో అభివ ృద్ధికి బాటలు పడటంతోపాటు ప్రభుత్వ సేవలు త్వరిత గతిన అందుతాయిని ?వ్యాపార రంగం పుంజుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.?ఈ చారిత్రాత్మక సందరాన్నే పురస్కరించుకుని జిల్లా యంత్రాంగానికి,నాయకులకు,ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.మదనపల్లి కేంద్రంగా అన్నమయ్య జిల్లా అభివ ృద్ధిపథంలో దూసుకుపోవాలని ఆయన ఆకాంక్షించారు.

## రెడ్డప్పగారి శ్రీనివాసులరెడ్డిని ఘనంగా సన్మానించిన సిద్ధవటం ఒంటిమిట్ట వాసులు



సిద్ధవటం మేజర్‌న్యూస్ : సిద్ధవటం ఒంటిమిట్ట వాసుల కలలు సాకారం చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వం మరియు దానికి సర్వశక్తులు కృషిచేసిన టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు శ్రీ రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి గారిని కడప నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి ని సిద్ధవటం, ఒంటిమిట్ట నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి తమకు, తమ భవిష్యత్తు కాలాలవారికి మేలు జరిగే విధంగా నిర్ణయం తెప్పిచ్చే విధంగా ప్రభుత్వాన్ని మెప్పించిన శ్రీనివాస్ రెడ్డి గారికి మరీ మరీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ రెండు మండలాల ప్రజలు మాట్లాడుతూ తమకు ఎంతో మేలు జరిగే విధంగా నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వానికి దీనికి కారకులైన రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి గారికి ఎంతో రుణపడి ఉంటామని రెండు మండలాల ప్రజలు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి గారికి ఎంతో రుణపడి ఉంటామని రెండు మండలాల తరపున, ఈ 30 రోజులు కటోర శ్రమ చేసి అధికారులకు జేఏసీ సభ్యుల తరపున, పార్టీలకతీతంగా అందరూ ముందుకు వచ్చిన ప్రతి నాయకుని తరపున ధన్యవాదాలు అలాగే ముందస్తు నూతన శు భాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ నాగూరి వీరభద్రుడు , మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు దశరథ రామానాయుడు, నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్ రాజేంద్రప్రసాద్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష , శ్రీనివాస నాయుడు, లక్ష్మీనారాయణ నాయుడు, ప్రతాప్ నాయుడు, నాగమ్ నరసింహారెడ్డి, సంజీవరెడ్డి, బాలిరెడ్డి, నరసింహారెడ్డి, సుబ్బారెడ్డి, హరి, మురళి, భారీ ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొదటిసారి రాజంపేటకు విచ్చేసిన కలెక్టర్- శ్రీధర్



రాజంపేట మేజర్‌న్యూస్: జిల్లాల పునర్విభజన అనంతరం మొదటిసారి రాజంపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా.. బుధవారం నందలూరు శ్రీ సౌమ్యనాథస్వామి దేవాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి దర్శించుకున్నారుఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం శ్రీవారి దర్శనం, ప్రత్యేక అర్చనలు, ఆలయ సత్కారం చేసి తీర్థ ప్రసాదాలు ఆలయ ప్రధానార్చకులు అందజేశారు. అనంతరం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం కు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలనకు చేరుకోగా పూల మొక్క అందజేసి స్వాగతం పలికిన రాజంపేట సబ్ కలెక్టర్ భావనలి అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండల తహసిల్దార్లతో సమావేశమై రెవిన్యూ డివిజన్ వ్యాప్తంగా రాజంపేట, నందలూరు, టి .సుండుపల్లి, వీరబల్లి మండలాల్లో రెవిన్యూ అభివృద్ధి అంశాలపై ఆయా మండల తాసిల్దార్లు, ఎంపీడీవోలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇకమీదట వైయస్సార్ కడప జిల్లా లో భాగంగా రాజంపేట డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో ప్రభుత్వ పాలన కొనసాగుతుందని జిల్లా యంత్రాంగం చేపట్టే అన్ని పరిపాలన సంబంధ అంశాలను యధావిధిగా చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు అలాగేరెవెన్యూ, భూ సమస్యలు, లీగల్ సంబందిత అంశాలను, ప్రభుత్వ ఆస్తులు, ప్రభుత్వ భూముల పరిరక్షణలో మండల తహశీల్దార్లు పారదర్శకంగా, సమర్ధవంతంగా వ్యవహరించాలని, అలాగే.. పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదులు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని సూచించారు.రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏ ఒక్క గ్రామంలో కూడా పారిశు ధ్యం, తాగునీటి సమస్యా తలెత్తకుండా చూడాలని ఎంపీడీవోలు, కమిషనర్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్, తహశీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు .

# నేడు వైభవంగా తిరుమల రాయుని తిరుణాల



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నారాయణరెడ్డి గారి పల్లి పంచాయతీ కైలాస పురానికి సమీపంలో తిరుమల రాయుని గుట్టపై కొలువై ఉన్న తిరుమలరాయిని తిరుణాల ప్రతి ఏడు నూతన సంవత్సర రోజున అత్యంత వైభవంగా జరుగుతుంది ఈ తిరుణాలకు వేలాదిగా భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుంది మండల వాసులే కాకుండా ఇతర మండలాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ తిరుణాల అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతుంది ఇప్పటికే సమీప గ్రామాల ప్రజలు ఆలయాన్ని రంగురంగుల దీపాలతో అలంకరించారు భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమంలో ఏర్పాటు చేశారు.

# కడప జిల్లా కలెక్టర్ ను ఘనంగా సత్కరించిన సిద్ధవటం టిడిపి నేతలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలో విలీనంపై రాష్ట్ర టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ను ఘనంగా శాలవాలతో సత్కరించి గజమాలు వేశారు ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిద్ధవటం లో బుధవారం టిడిపి మాజీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను తను కార్యాలయంలో ఘనంగా సత్కరించామని ప్రజల మనోభావాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించడంలో జిల్లా కలెక్టర్ సేవలు అద్భుతం అని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి రెండు మండలాల ప్రజలు చేసిన దీక్షలు పోరాటాలు ప్రత్యక్షంగా రిలే నిరాహార దీక్షలో మనకు సంపూర్ణ మద్దతు తెలిపి మన రెండు మండలాల సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేశాడని అలాగే జ్యోతి, ఖాదర్ బంగ్లా, పెన్నా నది వంతెన పై నిర్మాణం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి మండల ప్రజలకు ఇచ్చిన వాగ్దానం అమలు చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు, సింగిల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు , మాజీ మార్కెట్ చైర్మన్, సయ్యద్, జవహర్ భాష నిత్య పూజ కోన చైర్మన్, జింగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, టిడిపి మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి, సంజీవరెడ్డి, నరసింహారెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ఖాజా పీర్, సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి, శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి జి సిద్దయ్య,తదితర మండల టిడిపి నేతలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే జీవి ప్రసాద్‌కు నివాళు లర్పించిన నల్ల కదిరిగాళ్ల శాంతయ్య




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజవర్గం, చిట్వేల్ మండలం పట్టణం నందు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జీవి ప్రసాద్ భౌతిక కాయాన్ని మోసి, అంతిమయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ల శాంతయ్య , భారత బహుజన స్టేట్ జాయింట్ సెక్రెటరీ కూని లక్ష్మీనారాయణ, డాక్టర్ పెనుబాల చంద్రశేఖర్, సీనియర్ దళిత నాయకులు మందపల్లి శంకర్ , తెలుగుదేశం సీనియర్ నాయకులు అద్భుత కుమార్ , రైల్వే కోడూరు ఇండిపెండెంట్ అభ్యర్థి కాకి లక్ష్మీ నరేష్ , పుల్లంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిగమాల రమేష్,రైల్వేకోడూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు బాలు, శివ, కొత్తూరు అనిల్ కుమార్ , మణికంఠ పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన మదనపల్లి జిల్లా విజయోత్సవ సంబరాలు

### హాజరైన ఎమ్మెల్యేలు కిషోర్ కుమార్ రెడ్డి,షాజహాన్ బాషా- కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా ప్లేకార్డుల ప్రదర్శన- వేలాదిగా తరలివచ్చిన ప్రజలు,విద్యార్థి,యువత,మహిళలతో కిక్కిరిసిన పుర వీధులు






**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి కేంద్రం గా జిల్లా ఆవిర్భావమైన శుభ సందర్భంగా మదనపల్లి శాసనసభ్యులు యం.షాజహాన్ భాషా ఆధ్వర్యంలో బుధవారం విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.స్థానిక పుంగనూరు రోడ్డులోని మిషన్ కాంపౌండ్ నుంచి మొదలైన విజయోత్సవ ర్యాలీకి మదనపల్లె నియోజకవర్గంతో పాటు పరిసర నియోజకవర్గాల నుంచి కూడా పెద్ద ఎత్తున కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,స్వచ్ఛంద సేవా సంస్థలు,ప్రజలు,విద్యార్థులు,మహిళలు,యువత హాజరై పాలుపంచుకున్నారు.దశాబ్దాల కలగా మిగిలిన మదనపల్లి ప్రజల చిరకాల కోరికను కూటమి ప్రభుత్వం నెరవేర్చుతూ అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెను ఏర్పాటు చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతూ పెద్ద ఎత్తున మహిళలు,స్వచ్ఛంద సంస్థలు, తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు,ప్రజలతో కలిసి ర్యాలీ ముందుకు సాగింది.ఇందులో భాగంగా మిషన్ కాంపౌండ్ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం మీదుగా వాల్మీకి సర్కిల్,టౌన్ బ్యాంక్ సర్కిల్,అవెన్యూ రోడ్డు,బెంగళూరు బస్టాండు అనిబిసెంట్ సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు ముందుకు సాగింది.ఇందులో భాగంగా అని బిసెంటుకు మదనపల్లి జిల్లా కేంద్రంగా రూపాంతరం చెందిన నేపథ్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి విచ్చేసి,ప్రదర్శనలో భాగస్వాములు కావడం జరిగింది.ఈ సందర్భంగా కిషోర్ కుమార్ రెడ్డి,షాజహాన్ బాషాలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని,దశాబ్దాల కల మదనపల్లె జిల్లా కలను నెరవేర్చడమే ఇందుకు నిదర్శనమన్నారు.చారిత్రాత్మక మదనపల్లె జిల్లా ఏర్పాటు రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయమన్నారు.మదనపల్లి,తంబళ్లపల్లి,పీలేరు,పుంగనూరు నియోజకవర్గ వర్గాల ప్రజలకు ఒక పండుగ రోజన్నారు.నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న వేళ మదనపల్లి జిల్లా అభివృద్ధి పథంలో నడవాలని ప్రజల తరపున వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు పఠాన్ ఖాదర్ ఖాన్,1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి,మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్,విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు,ఆర్.జె.వెంకటేష్,నవీన్ చౌదరి,జంగాల వెంకటరమణ,రెడ్డి షంషీర్,గంగారపు రామూర్తి నాయుడు,రామిశెట్టి కృష్ణ (కమలామద్రి),జనసేన దారం అనిత,బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,మోడెం సిద్ధప్ప,రాటకొండ శ్రీనివాస నాయుడు,కొరముట్ల నాగరాజు,కంచర్ల చింటూ,రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు తలారి రాధమ్మ,బీదం గురునాథ్ యాదవ్,జీవి నాయుడు,మండిపల్లి మధుసూదన్ రెడ్డి,జెసిబి వేణు,బాలమాలి శేఖర్,రెడ్డి రాయల్,మంజునాథ్,ఎంఎస్పీ జాతీయ నాయకులు నరేంద్రబాబు,ముత్తరాశి హరికృష్ణ,పెద్దసంఖ్యలో కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్కరోజు ముందుగానే పింఛనుదారుల్లో వెల్లి విరిసిన ఆనందం

**వీరబల్లి,మేజర్‌న్యూస్;** పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా మన ప్రభుత్వం చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో బుధవారం పలు గ్రామాలలో మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేయడం జరిగింది. రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాలతో మండలంలోని వీరబల్లి గ్రామపంచాయతీ ఈడిగ పల్లె కు చెందిన డయాలసిస్ చేయించుకుంటున్న గౌనేరి ఈశ్వరయ్యకు పదివేల రూపాయలు కొత్త పించను అందించడం జరిగింది. అలాగే సోమవారం వడ్డేపల్లి, బాలసాని వాళ్ళ పల్లెల్లో వృద్ధాప్య, వితంతు పింఛన్లను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం ఒక్కరోజు ముందుగానే పేదల సేవలో భాగంగా పింఛన్లు అందడంతో అన్ని రకాల లబ్ధిదారుల్లో ఆనందం వెల్లి విరిసిందన్నారు. వికలాంగులకు 6వేలు,డయాలసిస్ చేసుకున్న వారికి 10వేల రూపాయలు, పెరాలసిస్ వంటి దీర్ఘ కాలిక వ్యాధులతో పూర్తిగా మంచం పైనే విశ్రాంతి తీసుకుంటున్న వారికి 15 వేల రూపాయల చొప్పున పంపిణీ చేయడం మనదేశ చరిత్రలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సువర్ణ అధ్యాయం లిఖించి పేదల మనసుల్లో ఆరాధించబడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నరేంద్ర గౌడ్ ,టిడిపి జనరల్ సెక్రెటరీ రామాంజనేయులు, టిడిపి సీనియర్ నాయకులు నాగ సుబ్బయ్య నాయుడు, భాస్కర, నాగరాజు నాయుడు, తుమ్మల రమేష్, గంగయ్య, రమణ నాయుడు, ఐ టి డి పి మండల కన్వీనర్ నాగ వెంకటరమణ, మదనపల్లి రామచంద్ర, శివారెడ్డి, శ్రీనివాసులు, విజయ భాస్కర్, శైలేశ్వర్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి టీచర్ లక్ష్మికి నివాళులర్పించిన సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం, మంగంపేట, అంగన్వాడి టీచర్ ఆవుల లక్ష్మి యాక్సిడెంట్లో మంగళవారం ప్రమాదవశాత్తు మృతి చెందింది. సెట్టిగుంట, మార్గమధ్యలో, లారీ క్రింద పడి అక్కడక్కడ మృతి చెందింది. భర్తకు గాయాలయ్యాయి. బుధవారం, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, సిఐటియు జిల్లా నాయకులు, ఏపీ ఎండిసి, పోరాట యూనియన్ జేఏసీ కన్వీనర్, రేకులకుంట వెంకటేష్, సిఐటియు, ఓబులవారిపల్లి మండల కన్వీనర్, నాగి పోగు పెంచలయ్య, కోడూరు సిఐటియు మండల కార్యదర్శి, పి జాన్ ప్రసాద్, పాల్గొని, పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబానికి సంతాపం సానుభూతి తెలియజేశారు. దహన సంస్కారాలకు ఇవ్వాల్సిన డబ్బులు అందజేయాలని సిడిపిఓ గారిని కోరడమైనది.

# మాజీ ఎమ్మెల్యే గుంటి వెంకటేశ్వర ప్రసాద్ పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన కస్తూరి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలంలోని చిట్వేలి పట్టణం కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు గుంటి వెంకటేశ్వర ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతి నందు చికిత్స తీసుకుంటుండగా నిన్నటి దినం అకస్మాత్తుగా స్వర్గస్తులైనందున బుధవారం నాడు వారి స్వగృహం నందు పార్థివదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాధ నాయుడు .ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నేతలు బంధువులు శ్రేయోభిలాషులు ఆత్మీయులు పాల్గొనడం జరిగినది.

## నూతన ఆర్డిఓ కార్యాలయం ప్రారంభోత్సవంలో నల్లారి



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం సంజీవ గాంధీ డిగ్రీ కళాశాల ఆవరణలో నూతన ఆర్డిఓ కార్యాలయం పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాస్ ప్రారంభోత్సవం చేయడంతో పట్టణంలో నూతన శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయనకు రెవిన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అధికారం లేకముందు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా, పీలేరు కలికి రి పట్టణాల్లో జరిగిన బహిరంగ సభ, మినీ మహానాడులో చంద్రబాబు నాయుడు మదనపల్లి జిల్లా, పీలేరు రెవిన్యూ డివిజన్ చేస్తామని బహిరంగంగా ప్రకటించి మాట ఇవ్వడం, వాటిని నిలబెట్టుకోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. మదన పల్లెను అన్నమయ్య జిల్లాగా పేరు పెట్టడం హర్షించదగ్గ విషయమని, అన్నమయ్య ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదని కలియుగ వెంకటేశ్వర స్వామి పరమ భక్తుడని పేర్కొన్నారు. మేము ఏ ప్రాంత ప్రజలకు వ్యతిరేకం కాదని ప్రజల సౌకర్యార్థం కోసం కోరడం, ప్రజల సహకార పోరాటంతో ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి సంక్షేమం భావితరాల భవిష్యత్తు కోసం సాధించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు తహసిల్దార్ శివకుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు, రెవిన్యూ సిబ్బంది, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

## మదనపల్లి కేంద్రంగా అన్నమయ్య జిల్లా అభివృద్ధికి బాటలు వేద్దాం

### అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రజల ఆకాంక్షల మేరకు మదనపల్లి కేంద్రంగా ఏర్పాటైన నూతన అన్నమయ్య జిల్లా అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం నూతన అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని అధికారికంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రారంభించారు. ముందుగా జిల్లా కలెక్టర్ పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. నూతన కలెక్టరేట్ కారంభానికి ముందు కలెక్టరేట్ ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముందుగా మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు సాదర స్వాగతం పలికారు. అనంతరం నూతన జిల్లా కలెక్టరేట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## ఒక్కరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



పెద్ద తిప్పు సముద్రం.మేజర్ న్యూస్ : పెద్ద తిప్పు సముద్రం మండలశీలోని సంపతి కోట పరిధిలోని గ్రామ పంచాయతీలలో బుధవారం ఉదయం నుంచి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు టిడిపి నాయకులు మాజీ సింగల్ విండో చైర్మన్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న సింగల్ విండో చైర్మన్ కిట్టన్న మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ఒకరోజు ముందే పెన్షన్ల ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వృద్ధులకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా - సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేసిన చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట మేజర్ న్యూస్: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి రోజు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సంక్షేమం విషయంలో వెనకడుగు వేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. బుధవారం రాజంపేట పట్టణం ఉస్మానగర్ వార్డు నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ తో కలిసి నేరుగా పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. లబ్ధిదారుల యోగక్షేమాలను చమర్తి జగన్ మోహన్ రాజు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ పేదల ముఖంలో చిరునవ్వు చూడాలని,వారి ఆర్థిక ఇబ్బందులను గట్టేక్కించాలనే ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వితంతు,వృద్ధాప్య,ఆర్థిక భరోసా ఉండేలా పింఛను మొత్తాన్ని పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా చమర్తి గుర్తు చేశారు. ఆ మొత్తాన్ని సకాలంలో వారికి అందించి ముఖ్యమంత్రి చంద్రబాబు తన మాట నిలబెట్టుకున్నారని జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. అనంతరం సంక్షేమ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రాధాన్యతకు ఇది మచ్చుతునక అని అన్నారు. ఈ సందర్భంగా ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లు అందజేయడం పట్ల లబ్ధిదారులు,తమ సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు,నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,చైర్మన్ సుబ్బనరసయ్య నాయుడు, రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,కౌన్సిలర్ తుపాకుల అశోక్,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,లింగాల శ్రీనివాసులు,పట్టణ తెలుగు యువత అధ్యక్షులు రమేష్ రాయల్,మాజీ కౌన్సిలర్లు మనుబోలు వెంకటేశ్వర్లు,పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంగా మదనపల్లి ప్రకటనకు కృతజ్ఞత ర్యాలీ



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా ఏర్పాటులో భాగంగా మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయంగా నిలిచింది. ఈ నిర్ణయానికి కృతజ్ఞతగా స్థానిక శాసనసభ్యులు షాజహాన్ బాషా,పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు కిషోర్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన కృతజ్ఞతపూర్వక ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయ సంఘాలు,ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యుటీఎఫ్ డిస్ట్రిక్ట్ కౌన్సిలర్ టి. అబ్దుల్ నాదిర్షా వల్లి మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా మదనపల్లి ఏర్పడటం వల్ల విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలు విస్తృతంగా మెరుగవుతాయన్నారు. ఉపాధ్యాయుల తరఫున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో విద్యా రంగ అభివృద్ధికి యుటీఎఫ్ సంఘం ఎల్లప్పుడూ సహకరిస్తుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా మదనపల్లి జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం – 2026 శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. టిటిడి సెక్యూరిటీ సిబ్బందికి కానుకలు పంపిణీ– టిడిపి నాయకులు,విశ్రాంత డిఎస్పి కె.సుకుమార్ బాబు వెల్లడిమదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పుంగనూరు శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం వారు పది మంది సెక్యూరిటీ సిబ్బందిని విధుల నిర్వహణకు నియమించారు. వైకుంఠ ఏకాదశి వేళ ప్రజలకు స్వామివారి దర్శనాన్ని కల్పించడం,మెరుగైన సదుపాయాలు అందించడం,ఇతర సేవలు అందించడంలో విశేష కృషి చేశారు. వారి సేవలను గుర్తించి టిటిడి ఏవీఎస్,విశ్రాంత డిఎస్పిగా పనిచేసిన కే.సుకుమార్ బాబు కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ భక్తులకు సేవలు అందించడంలో టీటీడీ సిబ్బంది అంకితభావంతో పని చేస్తారన్నారు. తాను టీటీడీలో విజిలెన్స్ డిఎస్పీగా పనిచేసినప్పుడు ప్రత్యక్షంగా చూసిన అనుభవం ఉందన్నారు. ఉత్తర ద్వార దర్శనంతో ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు. అదేవిధంగా టిటిడి నుండి 200 శ్రీవారి లడ్డూలను పుంగనూరు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయానికి తెప్పించి భక్తులకు అందజేయడం జరిగిందన్నారు. స్వామివారి ప్రసాదం పొందడానికి భక్తులు ఎగబడ్డారని ఆయన వెల్లడించారు. ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

## పెన్షనర్ల కళ్ళల్లో ఆనందం చూడడమే కూటమ్మి లక్ష్యం-ఎమ్మెల్యే నల్లారి



కలికిరి మేజర్ న్యూస్:–రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం ఒకరోజు ముందుగానే పండగ వాతావరణంలా పంపిణీ చేయడం, లబ్ధిదారుల కళ్ళల్లో అంతులేని ఆనందం చూడటం, వారి ఆశలు ఆకాంక్షలు నెరవేర్చడమే కూటమి పార్టీ ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కలికిరి పట్టణం బీడీ కాలనీలో ఉదయం ఆరు గంటల నుండి సంబంధిత అధికారులు సచివాలయ సిబ్బంది తోపాటు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని ఆయన ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. రేపు ఒకటవ తేదీన నూతన సంవత్సరం ప్రారంభం కావడంతో ఒకరోజు ముందే లబ్ధిదారులకు కానుకగా పించను అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం మన రాష్ట్రంలో అమలు చేయడం, వృద్ధులు, వితంతువులను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ఈరోజు సాయంత్రం లోగా లబ్ధిదారులకు పింఛను పంపిణీ పూర్తిచేయాలని అందుబాటులో లేని లబ్ధిదారులకు రెండవ తేదీ పూర్తిగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు నల్లారి చంద్రకుమార్ రెడ్డి, కలికిరి మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర్ రెడ్డి,దినకర్, కూటమి నాయకులు, అనుబంధ సంఘాలు, మహిళలు, సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.


## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



చిట్వేలి మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకు కూటమి నాయకులకు రైతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తున్నామని పాడిపంటలతో నూతన సంవత్సరంలో రైతు చల్లగా ఉండాలని కోరుకుంటున్నామని టిడిపి సీనియర్ యువ నాయకులు రాజు కుంట నరసింహ, ఎంపీటీసీ నానబాల నాగార్జున, వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా 2026 సంవత్సరంలో భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని కూటమి నాయకులు ఉన్నత స్థాయి శిఖరాలకు చేరుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి, కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఆయన సేవలు మరువలేమన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుడని కొనియాడారు. ఏడుకొండల వెంకటేశ్వర స్వామి, ఆశీస్సులతో రైల్వే కోడూర్ సస్యశ్యామలంగా ఉండాలని వారు కోరారు. ప్రభుత్వ పథకాలు బడుగు బలహీన వర్గాలకు నూతన సంవత్సరంలో మరింత అందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క పల్లె పచ్చదనంతో పాడిపంటలతో నూతన సంవత్సరంలో ప్రతి ఇంటిలో సిరులు పండాలని ప్రతి రైతు ఇల్లు ఆనందంతో ఉండాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని వారు తెలియజేశారు.

# ప్రభుత్వాలకు ప్రజలకు వారధి లాంటివారు పాత్రికేయులు

### సూర్య క్యాలెండర్ ఆవిష్కరణలో బి.వి.ఎస్.ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత



**పులివెందుల మేజర్ న్యూస్:** ప్రభుత్వాలకు ప్రజలకు వారధిలాగా పని చేసేవారే పాత్రికేయలని బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి అన్నారు. నూతన సంవత్సరానికి సంబంధించి ఏర్పాటు చేసిన సూర్య క్యాలెండర్ ఆవిష్కరణలను బివి ఎస్ఆర్ గ్యారేజ్ నందు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులు తక్కువ వేతనాలు తీసుకున్నప్పటికీ ప్రజలకు ప్రభు త్వాలకు వారధి లాగా పనిచేయడం ఎంతో అభినందనీయమన్నారు. పాత్రికేయ వృత్తిలో పనిచేసే పాత్రికేయులందరూ నిజాలను నిరరేయంగా రాసి ప్రజల మన్ననలను పొందాలన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దేవి రెడ్డి చలమారెడ్డి మదన్ మోహన్ రెడ్డి గ్యారేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజన్ని నిర్భయంగా తెలియచేయండి

### తహశీల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి



దువ్వూరు, మేజర్‌న్యూస్ : సమాజంలో జరిగే నిజాన్ని నిర్భయంగా తెలియజేయాలని దువ్వూరు తహశీల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నేటి సూర్య దినపత్రిక కేలండర్ ను తహశీల్దార్ సంజీవరెడ్డి, రాజుపాలెం తహశీల్దార్ మనోహర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ వేణుగోపాల్, డిప్యూటీ ఎంపీడీవో ములే వెంకటరమణారెడ్డి, దువ్వూరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, రాజుపాలెం రెవెన్యూ ఇన్స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి, నేటి సూర్య దినపత్రిక విలేకరి నారుపల్లె జగన్మోహన్ రెడ్డితదితరులు నేటి సూర్య దినపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ మేలు జరగాలని, వారి పక్షాన నిలబడి ప్రజాసమస్యల ప్రభుత్వానికి తెలియజేసేందుకు నేటి దినపత్రిక ముందుంటుందని పేర్కొన్నారు. ఈ పత్రిక ప్రజల మధ్యకు వచ్చి చాలా తక్కువ కాలం అయినప్పటికీ అందరికీ చేదోడువాదోడుగా ఉంటూ ప్రజల మన్ననలు పొందుతోందని వారు కొనియాడారు.

# లింగాల మండలంలో సూర్య నేటి దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**లింగాల, సూర్య న్యూస్:** లింగాల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సూర్య నేటి దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, “సూర్యుడు ఎంత ఉదయాన్నే ఉదయిస్తాడో, అంతకంటే ముందుగానే ప్రజల ముందుకు సూర్యుడిలా వెలుగులు ప్రసరిస్తూ సూర్య నేటి దినపత్రిక వార్తలను అందిస్తోందని” ప్రశంసించారు. ప్రజల సమస్యలు, గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులను నిజాయితీగా వెలుగులోకి తీసుకువచ్చే దినపత్రికగా సూర్య నేటి దినపత్రిక ప్రత్యేక గుర్తింపు సంపాదించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య నేటి దినపత్రిక ప్రతినిధులు, తోట సాయినాథరెడ్డి, మరియు డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణ, ఏపీఓ గంగరాజు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజముద్రతో కొత్త పట్టా పాసుబుక్కులు

### రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో పిపిబిల మార్పిడి – వల్లూరులో పీపీబీల పంపిణీపై ఆర్‌డిఒ జాన్ ఇర్విన్. జనవరి 2 నుంచి రెవెన్యూ గ్రామసభలు – తహసీల్దార్ శ్రీవాణి..



**వల్లూరు, మేజర్‌న్యూస్:** వల్లూరు తహసీల్దార్ కార్యాలయాన్ని కడప ఆర్‌డిఒ జాన్ ఇర్విన్ బుధవారం తనిఖీ చేశారు, ఈ సందర్భంగా మొదటి దశలో రీసర్వే పూర్తైన గ్రామాలలో పాత పట్టా పాసుబుక్కుల స్థానంలో కొత్త పట్టా పాసుబుక్కుల పంపిణీ అంశంపై చర్చించారు, ఈ సందర్భంగా ఆర్డీవో జాన్ ఇర్విన్ మాట్లాడుతూ రీసర్వే పూర్తయిన కొన్ని గ్రామాలలో రైతుల నుండి పాత పట్టా పాసుబుక్కులు స్వీకరించి, రాజముద్రతో ఉన్న కొత్త పట్టా పాసుబుక్కులను అందజేయనున్నట్లు తెలిపారు, ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, రైతులకు ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు, ప్రతి దరఖాస్తులు జాగ్రత్తగా పరిశీలించి రైతులకు పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు, అనంతరం తహసీల్దార్ శ్రీవాణి మాట్లాడుతూ వల్లూరు మండల పరిధిలోని ఏడు గ్రామాలలో జనవరి 2వ తేదీ నుంచి రెవెన్యూ గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు, జనవరి 2న వెంకటేశాపురం, 3న కుమారునపల్లి, 5న ఇసుకపల్లి, అంకాయపల్లి, 6వ తేదిన కోదండ రామాపురం, పుత్త చిన్నయపల్లి, 7వ తేది నుంచి 9వ తేదీ వరకు జంగంపల్లి గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు, ఈ గ్రామసభలలో రైతుల నుండి పాత పట్టా పాసుబుక్కులు తీసుకుని, రాజముద్రతో కూడిన కొత్త పట్టా పాసుబుక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, గ్రామసభల ద్వారా రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి, కొత్త పట్టా పాసుబుక్కుల పంపిణీని సజావుగా పూర్తి చేస్తామని తెలిపారు, వారితోపాటు ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ లు లక్ష్మమ్మ , పార్వతి, సర్వేర్ సుబ్బన్న, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సందీప్, వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది అంతా పాల్గొన్నారు..

# సొంత ఆప్తులుగా ఆదరించేది కూటమి ప్రభుత్వమే

### పేదల సంక్షేమమే లక్ష్యంగా ఇంటి ముంగిటకే “ఎన్టీఆర్ భరోసా” పింఛన్లు. – మాజీ ఎమ్మెల్యే విజయమ్మ..



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** సొంత ఆప్తులుగా ఆదరించేది కూటమి ప్రభుత్వమై కాబట్టే పేదల సంక్షేమమే లక్ష్యంగా ఇంటి ముంగిటకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడమే నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి లబ్ధిదారుని వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసి వారి బాగోగులను అడిగి తెలుసుకోని కార్యక్రమంలో భాగంగా బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ పాల్గొన్నారు ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పర్యవేక్షణలో పెన్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సెలవు దినాలు వస్తే మరుసటి రోజు ఆ మరుసటి రోజు పింఛన్లు పంపిణీ చేసేవారే గాని తప్ప వాలంటీర్ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయడంతో వారి కష్టసుఖాలు అధికారులకు తెలిసేవి కాదని వారికి ఏవైనా సమస్యలు వస్తే వారిని ఆదుకునే పరిస్థితిలో లేకుండా పోయిందని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎంతో ప్రయోగత్మకంగాపేదల సంక్షేమమే లక్ష్యంగా ఇంటి ముంగిటకే “ఎన్టీఆర్ భరోసా“ పింఛన్లు కార్యక్రమం చేపట్టిలబ్ధిదారుల ముంగిటకే వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేస్తున్నామన్నారు. మధ్య మున్సిపాలిటీ పరిధిలోని ఆంజనేయ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఎన్టీఆర్ భరోసా పింఛన్ పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా ఆమె అందజేయడంతో అవార్డులోని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజాసేవే ధ్యేయంగా తమ వద్దకు వచ్చిన అభిమాన నేతకు జననీరాజనాలు పలికిన ఆంజనేయ నగర్ ప్రజలు అనంతరం ఆంజనేయ నగర్‌లో ప్రతి నెల పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ పంపిణీ తీరుపై అడిగి తెలుసు కున్నారు . వార్డులోని ప్రజల కష్టసుఖాలు మరియు యోగక్షేమా లు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె వార్డు ప్రజలకు భరోసా ఇస్తూ ఏవైనా సమస్యలు ఉంటే తమ పరిధిలోని కూటమి నాయకుల ద్వారా సమస్యలు నా దృష్టికి తెచ్చిన యెడల వెంటనే పరిష్కరించేందుకు సాయి శక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులుఆర్యవైశ్య వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు రైస్ మిల్ ప్రసాద్ లాయర్ ప్రసాద్ ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కే వి సుబ్బారావు మస్తాన్ బాబు గుబ్బ వెంకటసుబ్బయ్య శేఖర్ రెడ్డి వార్డులోని కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి

### డిఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందని డిఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో సహాయ సంఘాల సభ్యులకు రూ. 10.54 కోట్ల చెక్కును అందజేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు మహిళా సాధికారత లక్ష్యంగా వివిధ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. వీటిని సహాయ సంఘాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిజీబి ప్రాంతీయ మేనేజర్ శ్రీనివాస ప్రసాద్, వేంపల్లె ఏపిజీబి మేనేజర్ పురుషోత్తంరెడ్డి, వెలుగు ఏపిఎం వెంకటేశ్వర రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి చేయూత

### మానవత్వం చాటుకున్న ఫణీంద్రారెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలో శ్రీనివాస్ నగర్ వెంకటేశ్వర స్వామి కాంప్లెక్స్ లో నివాసము ఉండే కృష్ణఆచారి కార్పెం టర్ సంవత్సరం క్రిందట గుండెపోటు తో చనిపోయిపోవడం తో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుం ది.కృష్ణ చారికి ముగ్గురు సంతానము. వారిలో ఒక మగ పిల్లవాడు ఇద్దరు ఆడపిల్లలు. ఒక ఆడపిల్ల వికలాంగు రాలు. దాంతో తల్లి రాజేశ్వరి కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సొంత గూడు లేక పూటగడ వడమే గగనంగా మారిందని గుర్తించిన మనవత సేవ సంస్థ నిర్వాహ కుడు కొండా పణింద్ర రెడ్డి ఆ కుటుంబానికి రూ. 5000లు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ దయ హృదయంతో పలువురు పేద కుటుంబానికి సాయం చేయాలనీ అయన కోరారు.

## పద్మ స్వీట్ బేకరీ నందు నూతన సంవత్సర కేకులు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో పద్మా స్వీట్ బేకరీ నందు సరసమైన ధరలకే కేకులు అమ్మబడును అని బ్రేకర్ యజమాని సెల్వం తెలిపారు గత 15 సంవత్సరాల నుండి సిద్ధవటం మండల ప్రజలకు భాకరాపేట బస్టాండ్ కూడలి నందు ప్రజలకు అందుబాటులో నచ్చిన ధరలకే నూతన సంవత్సర కేకులు అందించడం జరుగుతుందని వారు తెలిపారు.

## మదనపల్లి జిల్లా ప్రకటనతో సంబరాలు



పెద్ద తిప్పసముద్రం.మేజర్ న్యూస్:కూటమి ప్రభుత్వం మదనపల్లి జిల్లా కేంద్రంగా చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన ప్రకటనతో బుధవారం మండల కేంద్రం పిటీయంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ,ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు గఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం, కేక్ కటింగ్ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టి మస్తాన్. మాజీ సింగల్ విండో చైర్మన్ సంపతి కోట కిట్టన్న. పిటియం మాజీ సర్పంచ్ రియాసత్ అలీ ఖాన్ చంద్రమోహన్ రెడ్డి. సికందర్. రాము. సుబ్రహ్మణ్యం. రామాంజి. వెంకటరమణ. ఎగువపల్లి రామచంద్ర. మంజు. స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సి.హెచ్.ఎస్ సంస్థ సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కండి

### మెరుగైన సమాజం కోసం తోడ్పడండి గాడి ఇంతియాజ్ అహ్మద్



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యం దృష్ట్యా చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీటి ఫిల్టర్ లను అమర్చే కార్యక్రమాన్ని తలపెట్టారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి గాడి ఇంతియాజ్ ,మాట్లాడుతూ ఇటీవల కాలంలో చిట్వేలి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత త్రాగునీరు, ఫుడ్ బ్యాంక్, పాత వస్తువులు డొనేట్ చేసే స్టాండ్ తదితర సేవలకు ప్రజల నుండి తీసేస స్పందన లభించింది. ఇదేవిధంగా త్రాగునీటి ఫిల్టర్ లను అమర్చమని మార్గోపల్లి, వెంకటరాజు పల్లి, నగిరిపాడు,తిమ్మాయపాలెం, కేఎస్ అగ్రహారం, గ్రామాల నుండి సిహెచ్ఎస్ సభ్యులు, గ్రామస్తుల చొరవతో తమ గ్రామాలలోని పాఠశాలలలో కూడా అమర్చండి సంస్థ సేవా కార్యక్రమాలలో భాగస్వాములు అవుతాము అని ముందుకు రావడం జరిగింది. ఇందులో భాగంగా ఈరోజు పై గ్రామాలలో కూలింగ్ వాటర్ ఫ్రిజ్లు డెలివరీ చేయడం జరిగింది త్వరలోనే ఆర్వో ఇన్స్టాలేషన్ కూడా పూర్తి చేస్తాము అని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలో సిహెచ్ఎస్ సేవా సంస్థ చేపడుతున్న విద్య వైద్యం అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ రక్తదాన శిబిరాల ఏర్పాటు నిరుపేదలకు ఆపద సమయాలలో చేయూతనివ్వడం తదితర సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోదలచిన వారు సభ్యత్వం తీసుకోగలరని, సభ్యత్వం తీసుకున్న వారికి ఇన్సూరెన్స్ సదుపాయం కూడా ఉంటుందని, మానవ జన్మ సార్థకత అంటే పుచ్చుకోవడం కాదు ఇచ్చుకోవడం అని ఈ సందర్భంగా వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్, సూర్యనారాయణ, బొంతల సతీష్, సంస్థ సభ్యులు ఎంవి నరసారెడ్డి, తిరుమల రెడ్డయ్య,అలిశెట్టి పెంచలయ్య,గాడి ఇంతియాజ్, బాలరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## రోగనిర్ధారణ,చికిత్స ప్రణాళికకు డిజిటల్ ట్విన్ మెడిసిన్ దోహదం

### - మిట్స్ యూనివర్శిటీలో ఆకట్టుకున్న అతిథి ఉపన్యాసం

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) విభాగం వారు మిట్స్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ తెలీకమ్యూనికేషన్ ఇంజనీర్స్ వారి ఆధ్వర్యంలో డిజిటల్ ట్విన్ మెడిసిన్ మరియు ఆటోనోమస్ డ్రైవింగ్ సిస్టమ్స్ అనే అంశంపై బుధవారం అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి.ఐ.టి వెల్లూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్,స్కూల్ ఆఫ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.విజేంద్ర బాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ ట్విన్ మెడిసిన్ ప్రాముఖ్యతను వివరిస్తూ రోగి శరీరానికి డిజిటల్ రూపాన్ని రూపొందించడం ద్వారా రోగ నిర్ధారణ,చికిత్స ప్రణాళిక,నిరంతర మానిటరింగ్ చేయవచ్చని,హృదయం,ఊపిరితిత్తులు,క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించడంతోపాటు మారుతున్న డేటా ద్వారా రోగి ఆరోగ్య స్థితిని అంచనా చేయవచ్చని తెలిపారు. అలాగే సర్జరీ సమయంలో ప్రమాదాలను తగ్గించడం,కొత్త ఔషధాల పరీక్షలు,పేస్‌మేకర్ ఆప్టిమైజేషన్ వంటి రంగాల్లో ఈ సాంకేతికత ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఆటోనోమస్ డ్రైవింగ్ సిస్టమ్స్‌పై మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా సెన్సార్లు,మ్యాప్స్,రాడార్,కెమెరాలు,అల్ట్రాసౌండ్ ద్వారా డ్రైవర్ లేకుండానే వాహనాలు నావిగేట్ చేయగలవని,క్రూజ్ కంట్రోల్,పాక్షిక



ఆటోమేషన్,స్టీరింగ్ కంట్రోల్,డ్రైవర్ అలర్ట్ వంటి సదుపాయాలు ప్రమాదాలను గణనీయంగా తగ్గిస్తాయని వివరించారు. రోడ్ సిగ్నల్స్ మరియు ట్రాఫిక్ పరిస్థితులను ఏఐ,మెషిన్ లెర్నింగ్ ద్వారా విశ్లేషించడం వల్ల సుమారు 90 శాతం వరకు రోడ్డు ప్రమాదాలు తగ్గడంతోపాటు ట్రాఫిక్ సమస్యలు పరిష్కారమై సమయం ఆదా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ ఎస్.రాజశేఖరన్,ఐఈటీఈ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.శరవణ కుమార్,ఐఈటీఈ కోఆర్డినేటర్లు ఆర్.అరివర్సు,టి.మనివన్నన్,కో-ఆర్డినేటర్ వి.ఎస్.ప్రశాంత్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల కళ్లల్లో ఆనందం చూడడమే కూటమ్మి లక్ష్యం-ఎమ్మెల్యే నల్లారి

**కలికిరి మేజర్‌న్యూస్:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం ఒకరోజు ముందుగానే పండగ వాతావరణంలా పంపిణీ చేయడం, లబ్ధిదారుల కళ్ళల్లో అంతులేని ఆనందం చూడటం, వారి ఆశలు ఆకాంక్షలు నెరవేర్చడమే కూటమి పార్టీ ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కలికిరి పట్టణం బీడీ కాలనీలో ఉదయం ఆరు గంటల నుండి సంబంధిత అధికారులు సచివాలయ సిబ్బంది తోపాటు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని ఆయన ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. రేపు ఒకటవ తేదీన నూతన సంవత్సరం ప్రారంభం కావడంతో ఒకరోజు ముందే లబ్ధిదారులకు కానుకగా పించను అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం మన రాష్ట్రంలో అమలు చేయడం, వృద్ధులు, వితంతువులను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ఈరోజు సాయంత్రం



లోగా లబ్ధిదారులకు పింఛను పంపిణీ పూర్తిచేయాలని అందుబాటులో లేని లబ్ధిదారులకు రెండవ తేదీ పూర్తిగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు నల్లారి చంద్రకుమార్ రెడ్డి, కలికిరి మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర్ రెడ్డి,దినకర్, కూటమి నాయకులు, అనుబంధ సంఘాలు, మహిళలు, సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.


## బసిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ సిపి నాయకుడు యర్రపు రెడ్డి బసిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బసిరెడ్డి గుండెపోటుతో బుధవారం తెల్లవారుజామున తిరుపతిలో ఆకస్మికంగా మృతి చెందారు. దుద్యాల గ్రామం పొత్రెడ్డిగారిపల్లెలో భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అతని మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి తోడుగా వుంటామన్నారు. వైఎస్ఆర్ సిపి ఈ ఎన్ సి సభ్యుడు ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, అఖిల భారత పంచాయతీ పరిషత్ సెక్రటరీ చిదంబర్ రెడ్డి, పార్లమెంటరీ రాష్ట్ర కార్యదర్సులు గొర్ల ఉపేంద్రా రెడ్డి, పోలు సుబ్బారెడ్డి, రాష్ట్ర మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, రాయలసీమ విద్యాసంస్థల అధినేత ఆనంద రెడ్డి,ఆవుల మల్లికార్జున రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, వైస్ ఎంపిపి లు శ్రీధర్ రెడ్డి, మీసాల భాగ్యమ్మ ఆంజనేయులు, వసంత శ్రీనివాసులు రెడ్డి,వాసుదేవ రెడ్డి కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, సర్పంచ్ దండు నాగభూషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఉచిత మరుగుదొడ్లు ప్రజలకు అన్ని విధాల సహకరిస్తాం

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** చిట్వేలి గ్రామపంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులతో మరుగుదొడ్లను మరమ్మత్తులు నిర్వహించడం జరిగిందని ప్రధాన కార్యాలయాల వద్ద అప్పటిలో ఏర్పాటు చేసి ఉన్న మరుగుదొడ్లు, తిరిగి పున‘ ప్రారంభించడం ప్రజలు మహిళలు ప్రయాణికులు ప్రధాన కార్యాలయాల వద్దకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు ఉచితంగా మరుగుదొడ్లు వినియోగించుకునేలా ఏర్పాటు చేశామని చిట్వేలి ఉపసర్పంచ్ చోడవరం రెడ్డి, తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి వచ్చిన మహిళలకు మరుగుదొడ్లు లేక బస్సు ప్రయాణం చేసి చాలా దూరం నుంచి వచ్చి ఇబ్బందులు ఎదుర్కొన్న వారికి అసౌకర్యం కలగకూడదని ఉచితంగానే మరుగుదొడ్లు ఉపయోగించుకునేలా ఏర్పాటు చేశామన్నారు. చిట్వేలి గ్రామ ప్రజలు సహకారంతో ముందుకు వెళ్దాం అన్నారు. ఈ మరుగుదొడ్లు మన అందరిదని దీనిని శుభ్రంగా ఉంచుకోవాలని అందుకు అందరూ సహకరించాలని కోరారు. ఉచితంగా వినియోగించుకునే మరుగుదొడ్లు విషయంపై వచ్చిన ప్రజలు కానీ మూత్ర విసర్జన మలవిసర్జన




చేసిన అనంతరం నీరు పోయడం మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచడం బాధ్యతగా తీసుకోవాలని కోరారు. తిరిగి పున‘ ప్రారంభించడం ప్రజలను దృష్టిలో పెట్టుకుని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర కొత్త ఆఫర్లతో శివ కేశవ హోటల్

### రుచికరమైన పదార్థాలను అందించడమే మా లక్ష్యం

### శివ కేశవ హోటల్ ప్రొప్రైటర్ గణేష్



చిట్వేలి మేజర్‌న్యూస్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలు రకాల బిర్యానీలు మాంసాహార ప్రియులకు నూతన సంవత్సరం సందరరేగా ప్రత్యేక ఆఫర్లను ఏర్పాటు చేశామని నాణ్యమైన భోజనాన్ని ప్రజలకు అందించేందుకు ఈ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని. శివకేశవ హోటల్ ప్రొప్రైటర్ గణేష్, వెల్లడించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మటన్, చికెన్, కంజు , రొయ్యలు, చేప, పలు రకాల కుండ బిర్యానిలు, బకెట్ బిర్యానీలు, సరసమైన ధరలకు మాంసాహార ప్రియులకు ఈ ఒక్క ఆఫర్లు అంకితం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా చిట్వేలి మండల ప్రజలకు గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని మా కస్టమర్ దేవుళ్లకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేసుకుంటూ మరొకమారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## వృద్ధులు వితంతువుల కళ్ళల్లో ఆనందం చూడడమే కూటమి పార్టీ లక్ష్యం



కలకడ మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం ఒకరోజు ముందుగానే పండగ వాతావరణంలా పంపిణీ చేయడం, లబ్ధిదారుల కళ్ళల్లో అంతులేని ఆనందం చూడటం, వారి ఆశలు ఆకాంక్షలు నెరవేర్చడమే కూటమి పార్టీ ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం గుడిబండ పంచాయతీ సీనియర్ నాయకులు ఆనంద రెడ్డి అన్నారు. ఈరోజు కలకడ మండలం గుడిబండ పంచాయతీలో "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ పథకాన్ని ప్రతి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. రేపు ఒకటవ తేదీన నూతన సంవత్సరం ప్రారంభం కావడంతో ఒకరోజు ముందే లబ్ధిదారులకు కానుకగా పింఛను అందజేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర?యం ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం మన రాష్ట్రంలో అమలు చేయడం, వ ృద్ధులు, వితంతువులను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ మెంబర్ కు ఘనంగా సత్కారం



సందేపల్లి మేజర్ న్యూస్ : రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ డాక్టర్ శ్రీపతి బాబుకు దేవరాయి నల్ల గంగమ్మ చైర్మన్ కునాసి సుబ్బరాజు యాదవ్ గురువారం సన్మానం చేశారు. అన్నమయ్య, వైయస్సార్ కడప జిల్లాల పర్యటనలో భాగంగా, కునా సుబ్బరాజు యాదవ్ స్వగ ృహంలో కలిశారు.. గత ప్రభుత్వంలో ఎస్సీలపై జరిగిన సంఘటనలను కమిషన్ ద ృష్టికి తీసుకొని వెళ్లి వారికి న్యాయం జరిగే దిశగా తను ఉంటానని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో రాజంపేట తెలుగు యువత కార్యదర్శి పొత్తూరి అశోక్ చౌదరి,మాజీ మాజీ సర్పంచ్ గోపాల్ వెంకటయ్య, సంబేపల్లి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు..



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** డిసెంబర్ 31: తంబళ్లపల్లె మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో బుధవారం టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని అలాంటిది పార్టీలో గ్రూపు రాజకీయాలు చేస్తే సహించేది లేదని రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో కార్యకర్తలతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి సారథ్యంలో ప్రభుత్వం అభివ ృద్ధి వైపు పరుగులు పెడుతోందన్నారు. అమరావతి, పోలవరం నిర్మాణంతో పాటు విశాఖలో సాఫ్ట్వేర్ రంగం లో దూసుకుపోతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ అమలు తోపాటు పలు అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రతి కార్యకర్త కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివ ృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలలో ఘన విజయం సాధించడానికి క ృషి చేయాలన్నారు. పార్టీ పదవులు ఊరికే రావని పార్టీ కోసం కష్టపడి త్యాగాలు చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. పార్టీలో గ్రూపు రాజకీయాలు చేస్తే సహించనని ఏ కార్యక్రమం జరిగిన ఏకతాటిపై జరగాలని సూచించారు. తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీకి కంచుకోటని అలాంటిది మనలో గ్రూపు రాజకీయాలు చేస్తే ప్రత్యర్థులకు అవకాశం ఇవ్వరాదని హెచ్చరించారు. నాయకులు కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తన ద ృష్టికి తేవాలని పరిష్కారానికి క ృషి చేస్తానని ఐకమత్యంతో టిడిపి కుటుంబ సభ్యులు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్, రాష్ట్ర టిడిపి బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, ములకలచెరువు సింగల్ విండో ప్రెసిడెంట్ త్యాగరాజు,రాష్ట్ర కార్యదర్శి కొండ్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి,పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర, పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాల శివకుమార్,బిసి నాయకుడు పురుషోత్తం, క్లస్టర్ ఇన్చార్జి బేరి శ్రీనివాసులు,రైతు నాయకుడు వెంకట్ రెడ్డి, సోమశేఖర్,తెలుగు యువత నరసింహులు, వీరాంజనేయులు, కాలా నారాయణ, మండలంలోని వందలాది గా టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక స్పృహను పెంపొందించుకోవాలి

### - శ్రీ విద్యా వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ శివశంకర్

### - వెలుగు సంస్థకు సరుకులు అందజేసిన కళాశాల విద్యార్థులు



మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : పట్టణంలోని అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థకు శ్రీ విద్యా వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాం డెంట్ ఇ.శివశంకర్ ఆధ్వర్యంలో విద్యార్థులు,సిబ్బంది విచేశారు.ఇందులో భాగంగా వెలుగు ప్రత్యేక పాఠశాలలోని దివ్యాంగులు వ ృద్ధాశ్రమంలోని వ ృద్ధులకు అవసరార్థమైన నిత్యావసర సరుకులను అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు.ముందుగా వెలుగు వార్డెన్ స్వీటీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి శ్రీ విద్యా వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాం డెంట్ ఇ.శివ శంకర్,వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డిని,రైటర్ రామ్మూర్తిని వేదికపైకి ఆహ్వానించారు.ఈ సందరరేగా వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి వెలుగు ప్రత్యేక పాఠశాల మరియు వెలుగు వ ృద్ధాశ్రమం యొక్క కార్యకలాపాలు గురించి వివరించారు.అనంతరం రైటర్ రామ్మూర్తి మాట్లాడుతూ ఇలా ఈ రోజు వెలుగు సంస్థను మా శ్రీ విద్యా వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థినిలు సందర్శించి దివ్యాంగులకు,వ ృద్దులకు అవసరార్థమైన నిత్యావసర సరుకులు అందిచడం ఎంతో సూర్తిదాయకమన్నారు.ప్రార్థించే పెదవులకన్నా,సాయం చేసే చేతులు మిన్న అని మన వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డిని కొనియాడారు.అందరూ కలిసి మలేషియాలో కరాటేలో బహుమతులు సాధించిన విద్యా వికాస్ జూనియర్ కళాశాల యొక్క విద్యార్థిని మిస్బాని శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు.ఇలా సేవను ముందుకు నడిపిస్తూ,నడపాలని తమ విద్యార్థిని,విద్యార్థులను వెలుగు సంస్థకు తీసుకురావడం వారికి నిత్యావసర సరుకులను అందజేసిన ఇ.శివశంకరను శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు.ఈ సందరరేగా శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సామాజిక స్ప ృహని పెంపొందించుకోవాలన్నారు.శుభకార్యాలను నిరాడంబరంగా జరుపుకొని స్వఛ్రేద సేవా సంస్థలకు విరాళాలు అందజేయాలని విద్యార్థులకు సూచించారు.భవిష్యత్తులో వెలుగు సంస్థకు తమ వంతు సహాయ సహకార అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,సోషల్ వర్కర్ గీత,వెలుగు సిబ్బంది,చిన్నారులు,వ ృద్దులు పాల్గొన్నారు.

## ములకలచెరువు టిడిపి నాయకులు సంబరాలు..

### చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లకు పాలాభిషేకం



ములకలచెరువు, మేజర్ న్యూస్, డిసెంబర్ 31: మదనపల్లె ను జిల్లా కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూ ఆదేశాలు జారీ చేయడంతో తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు ములకలచెరువు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాలగిరి సిద్ధప్ప, నియోజకవర్గ నాయకులు టీఎన్ఎస్సీ మాజీ ఉపాధ్యక్షుడు కట్టా దొరస్వామి నాయుడు ఆధ్వర్యంలో స్థానిక మూడు రోడ్ల కూడలిలో బాణా సంచా పేల్చి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ల చిత్ర పటలకు పాలాభిషేకం చేసి తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. . అనంతరం మూడు రోడ్ల కూడలి నుండి జాతీయ రహదారిపై పెట్రోల్ బంక్ వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా దొరస్వామి నాయుడు, సిద్దప్ప లు మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మదనపల్లిను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తామంటూ ప్రజలకు మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ మదనపల్లె ను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించి ప్రజల మన్ననలు పొందారున్నారు. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలు అన్నిటిని అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి పథంలో తీసుకెళు తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటస్వామి, చిన్నక ృష?,జెసిబి సుధాకర్, రవి నాయుడు , సోము శేఖర్, గంగాధర్, సుదర్శన్ న్, సుధాకర్ నాయుడు, శివ నారాయణ, జహీర్, శంకర్ నారాయణ, రెడ్డప్ప, హిమాయత్తుల్లా, భూపతి, విజయ్, శంకర్ నాయక్, చెన్నకేశవ నాయుడు, రమణారెడ్డి, భాస్కరరెడ్డి, కాల మహేష్, లక్ష్మీనారాయణ, ఎంపీపీ నరసింహులు, రామాంజులు, ప్రసాద్, అదెప్ప, రాజశేఖర్, రమేష్ నాయుడు, లక్ష్మీనారాయణ, భూషణం రెడ్డప్ప, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల విధేయత, క్రమశిక్షణ కలిగి ఉండాలి

**- కొత్త ఏడాది జీవితాల్లో మంచి మార్పు తేవాలి**

**- కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి**



వేంపల్లె మేజర్ న్యూస్: ప్రతి విద్యార్థి తలిదండ్రులకు విధేయత చూపిస్తూ క్రమశిక్షణ కలిగి ఉండాలని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. బుధవారం పాఠశాల ప్రాంగణంలో కొత్త ఏడాది ముందస్తు వేడుకలను నిర్వహించారు. విధ్యార్థులు వేడుకల్లో పాల్గొని పాటలు, న ృత్యాలతో అలరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం సందరరేగా ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, బైక్ రైడింగు, ఫైర్ క్రాకర్స్, రాత్రి సమయాల్లో బయట తీరగడం వంటి విషయాల్లో అత్యంత జాగ్రత్తలు పాటించాలన్నారు. అలాగే కొత్త ఏడాది విధ్యార్థుల జీవితాల్లో మంచి మార్పు, అలవాట్లు, చదువు, క్రమశిక్షణతో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో కొత్త పట్టాదారు పుస్తకాలు పంపిణీ



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** రైతుల పొలాలకు సంబంధించిన రీ సర్వే పూర్తయిన గ్రామాలలో రాజముద్ర తో కూడిన కొత్త పట్టాదారు పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ శోభన్ బాబు తెలియజేశారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఏ సందరరేగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో రీ సర్వే జరిగిన గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి రైతులకు కొత్త పట్టాదారు పుస్తకాలను పంపిణీ చేస్తామని అన్నారు. జనవరి 2వ తేదీన పెదనపాడు వై.కోడూరు, 3వ తేదీన చిలమకూరు, టి. సుంకేసుల, 5వ తేదీన నిడిజువ్వి,6వ తేదీన ఇల్లూరు ,మాలెపాడు, 9వ తేదీన హనుమన గుత్తి, కేజీవి పల్లె గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ గ్రామ సభలో పాల్గొని రాజముద్ర తో కూడిన కొత్త పట్టాదారు పుస్తకాలను తీసుకోవాలని ఆయన తెలియజేశారు.


## ఘనంగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



కడప, మేజర్‌న్యూస్ : కడప శివారు సీఎంఆర్‌పల్లెలోని స్కైల్యాండ్ పాఠశాలలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నరసింహులు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ప్రిన్సిపల్ శివకుమార్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కేకు కోసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రాజా, వాహిద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవిలకు కృతజ్ఞతల వెల్లువ



కడప రూరల్ మేజర్ న్యూస్: కడపలో సిద్ధవటం, ఒంటిమిట్ట, రాజంపేట ప్రాంతాలను కలిపేందుకు కృషిచేసిన శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవిలను ఆ ప్రాంత ప్రజలు బుధవారం వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి క ృతజ్ఞతలు తెలుపుతూ దుష్యాలు వాలు తప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## హజ్రత్ సయ్యద్ షా గౌస్ సర్మద్ ఖాద్రీ దర్గా ఉరుసు పోస్టర్ల ఆవిష్కరణ



కడప టౌన్, మేజర్ న్యూస్: ఆస్థాన ఏ హజ్రత్ సయ్యద్ షా గౌస్ సర్మద్ ఖాద్రి(ఆర్.ఏ)దర్గాలో ఉరుసు మహోత్సవాల పోస్టర్లను బుధవారం సాయంత్రం ఆవిష్కరించారు.ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, తెలుగు దేశం నాయకులు అమీర్ బాబు,మన్సూర్ అలీ ఖాన్ లు దర్గా పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాస్ భాష ఖాద్రి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సంధరరేగా వారు మాట్లాడుతూ ఉరుసు మహోత్సవాలకు భక్తిశ్రద్ధలతో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.కడప నగరం రవీంద్ర నగర్ హుజురా మజీద్ వద్ద వెలిసిన ఈ దర్గా ప్రతి ఏడాదిలాగే ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు అతిథులు తెలిపారు.ప్రతి ఒక్కరూ జనవరి 4,5 వ తేదీలలో జరిగే ఉరుసు ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరికి ఇదే మా ఆహ్వానం అని పీఠాధిపతి తెలిపారు.జనవరి 4 న గంధం,5 వ తేదీన ఉరుసు ఉంటుందని హుజరకి దర్గా కమిటీ వారు తెలిపారు.భక్తాదులందరు ఉరుసు మహోత్సవాలలో పాల్గొని,ఈ సంధరరేగా నిర్వహించే కార్యక్రమాలను తిలకించాలని వారు కోరారు

## మండల ప్రజలకు - నూతన సంవత్సర శుభాకాంక్షలు

**వల్లూరు ఎస్ఐ శివ నాగిరెడ్డి..**



**వల్లూరు మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరం జనవరి 1వ తేదీ సందరరేగా మండల పరిధిలోని ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, వివిధ శాఖల అధికారులకు వల్లూరు ఎస్ఐ శివ నాగిరెడ్డి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు, ఈ సందరరేగా ఎస్ఐ శివ నాగిరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, భద్రత, సుఖసంతోషాలు తీసుకురావాలని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరిస్తూ చట్టానికి లోబడి వ్యవహరిస్తే మండలంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు, ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, కొత్త సంవత్సరంలో మరింత బాధ్యతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు, పోలీస్ సిబ్బంది నిబద్ధతతో పని చేస్తూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు, మండల అభివ ృద్ధి, శాంతియుత వాతావరణం కోసం ప్రజలు, అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో ముందుకు సాగాలని కోరుతూ, మరోసారి మండల ప్రజలందరికీ హృదయపూర్వక నూతన సంవత్సర శు భాకాంక్షలు అని తెలిపారు..

## ఖాజీపేట మండలంలో నేటి దినపత్రిక సూర్య 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖాజీపేట సిఐ వంశీధర్ చేతుల మీదుగా ఆవిష్కరణ**



ఖాజీపేట మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న నేటి దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్ ను బుధవారం ఖాజీపేట సిఐ వంశీధర్ ఆవిష్కరించారు. ఈ సందరరేగా సిఐ వంశీధర్ మాట్లాడుతూ, "సూర్యుడు ఎంత ఉదయాన్నే ఉదయిస్తాడో అంతకంటే ముందుగానే ప్రజల ముందుకు సూర్యుడిలా వెలుగులు ప్రసరిస్తూ నేటి దినపత్రిక సూర్య వార్తలను అందిస్తోందని" ప్రశంసించారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని, సమాజానికి, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పత్రికలకు స్వేఛ్ఛ చాలా ముఖ్యమని,పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు,పత్రికలకు స్వేఛ్ఛ ఉండాలని అన్నారు. ఎవరికి భయపడకుండా నిరరేయంగా, నిస్సంకోచంగా, వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. ప్రజలందరి ఆదరాభిమానాలతో పత్రికా రంగం లో విశ్వసనీయమైన సమాచారాన్ని అందించే పత్రికల్లో నేటి దినపత్రిక సూర్య పత్రిక ఒకటి అని తెలిపారు.నేటి దినపత్రిక సూర్య పత్రిక యజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య బ్రాంచ్ మేనేజర్ తాతిరెడ్డి బ్రహ్మానంద రెడ్డి, ఖాజీపేట రిపోర్టర్ బొర్రా శివరామిరెడ్డి, మైదుకూరు రిపోర్టర్ శివారెడ్డి, సాయంకాలం రిపోర్టర్ మీసాల నాగమునయ్య, మీసాల సుబ్బయ్య, పోలీస్ సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.. ఎంపీడీవో




కలసపాడు మేజర్ న్యూస్: ప్రముఖ తెలుగు దినపత్రిక 'నేటి దినపత్రిక సూర్య' 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్ను మండల ప్రజా పరిషత్ అభివ ృద్ధికారి మహబూబ్ బీ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోఆమె మాట్లాడు తు , 'నేటి దినపత్రిక సూర్య' దినపత్రిక తెలుగు పాఠకులకు దశాబ్దాలుగా నమ్మకమైన సమాచార మాధ్యమంగా నిలిచిందని కొనియాడారు. నిజాయితీతో, నిబ్బరంగా సమాజంలో జరుగుతున్న మంచి చెడులను పాఠకులకు అందిస్తూ, ప్రజలకు అద్దంగా నిలుస్తున్న 'నేటి దినపత్రిక సూర్య' వంటి పత్రికలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె పేర్కొన్నారు. "పాత్రికేయులు సమాజానికి అద్దం లాంటివారు వారు రాసే ప్రతి వార్త సమాజంలో మార్పుకు దోహదపడుతుంది. నేర నియంత్రణలో కూడా నిర్భీకమైన పత్రికల సహకారం అమూల్యం. 'నేటి దినపత్రిక సూర్య' దినపత్రిక ఎల్లవేళలా సత్యాన్ని, న్యాయాన్ని బలపరుస్తూ పాఠకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచింది. 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ద్వారా మరింత మంది పాఠకులకు చేరువ కావాలని వారు అన్నారు" . నేటి దినపత్రిక సూర్య' దినపత్రిక 2026 క్యాలెండర్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో సీతారామిరెడ్డి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, 'నేటి దినపత్రిక సూర్య' ప్రతినిధి ఓ రాజు మండల సిపిఐ నాయకులు జి సునీల్ పాల్గొన్నారు.

# కులాలకు అతీతంగా చేయి చేయి కలిపి ఐక్యత బలం చాటుదాం


## శ్రీ ఓబులేసు స్వామి దేవాలయం ఎంతో పురాతనమైంది

### ప్రతి ఏడాది జనవరి 1న వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు





లక్కిరెడ్డిపల్లి, వేంపల్లె,మేజర్‌న్యూస్: మనం ఎన్నో పుణ్యక్షేత్రాలను దర్శించుకొని మన జన్మలను ధన్యం చేసుకుంటాము.. అయితే అన్నమయ్య జిల్లా పరిధిలోని లక్కిరెడ్డిపల్లి మండలం, బి.ఎర్రగుడి గ్రామం వద్ద వెలసిన శ్రీ ఓబులేసు స్వామి (శ్రీలక్ష్మినరసింహస్వామి) దేవాలయం ఎంతో పురాతనమైంది. దాదాపు 2వేల అడుగుల ఎత్తులో ఈ దేవాలయం ఉన్నది. 70 అడుగుల కోనేరు కలిగి ఉన్న శ్రీ ఓబులేసు స్వామి వారిని దర్శించుకుని, భక్తులు తమ కోరికలను స్వామికి విన్నవించుకున్నచో వివాహం కాని వారికి వివాహం, సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని ఆలయ అర్చకుల వెల్లడి. ధనుర్మాసంలో స్వామికీ ప్రత్యేక పూజలు చేయడం ద్వారా మంచి శుభ ఫలితాలు జరుగుతాయని నమ్మకం.. ఉమ్మడి కడప జిల్లాలతో పాటు ఇతరత్రా ప్రాంతాల నుండి దాదాపు వేలాది మంది భక్తులు ప్రతి ఏడాది జనవరి 1న నూతన సంవత్సరం సందర్భంగా స్వామి వారిని దర్శించుకుంటారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుండి ఆంచరాత్ర ఆగమ పండితులైన శ్రీమాన్ శ్రీ అశోకచార్యులు, మోహన్ కృష్ణ వారి బృందంచే ఆలయ సన్నిధిలో 01.01.2026 గురువారం ప్రాతఃకాల సమయంలో శ్రీమహాగణపతి పూజా కార్యక్రమం, విశేష సుగంధ ద్రవ్యాలతో పంచామ ృతంతో అభిషేకాలు, అలంకరణ జరుగుతోంది. అలాగే స్వామి భక్తులు బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, రెడ్డమ్మ దంపతులు, వీరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీఓబులేసు స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాం 2 వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.



అభిషేక కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి క ృపా కటాక్షం, తీర్థ ప్రసాదాలను పొందాలని దేవాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రజలకు పిలుపునిచ్చారు. దీంతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, చెక్క భజన వంటివి ఏర్పాటు చేశారు.

**అన్నదానం ఏర్పాటు..**

ఆర్‌ఓఎస్ అగ్రిఫామ్స్ నిర్వాహకులు పెద్దిరెడ్డి రఘురామిరెడ్డి, బండ్రెడ్డి ఓబుల్ సుబ్బారెడ్డి, నెరుసుపల్లి సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

# త్రిమూర్తుల సారధ్యంలో దేశంలో, రాష్ట్రంలో సుపరిపాలన

### మెగా జనసేన క్యాలెండర్ ఆవిష్కరణలో రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** లోక కళ్యాణం కోసం విష్ణు ఈశ్వర, బ్రహ్మదేవుడు ఎలాగైతే కలిసికట్టుగా ఆ మూడు లోకాలను పాలించారో అదే తరహాలో ఇవాళ కేంద్రంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇటు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలు మెచ్చే విధంగా సుపరిపాలన అందిస్తున్నారని జనసేన పార్టీ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కొనియాడారు.2026 నూతన సంవత్సరం సందర్భరాన్ని పురస్కరించుకొని జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు,మాజీ జనసేన సేవాదళ్ జిల్లా కోఆర్డినేటర్ పండ్రా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మెగా జనసేన 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో పాటు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దుర్గాప్రసాద్, జనసేన జిల్లా కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు తుంగా రమణయ్య, బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి హాజరై నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భరేగా అతిథులు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో గాడి తప్పిన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధిలో పరుగులు పెట్టించేలా ప్రస్తుత కాల త్రిమూర్తులుగా ప్రజలచే నీరాజనాలు అందుకుంటున్న నరేంద్ర మోడీ, చంద్రన్న, పవనన్న, అదుతేమైన ప్రజాసేవలు అందిస్తున్నారు.ఏది ఏమైనా మరో 15 సంవత్సరాలు పాటు వీరి కలయికలో రాష్ట్రం సస్యశ్యామలం కావడం తథ్యం



అన్నారు.ఇప్పటికే వైసీపీ నాయకులు మతి చెడి యువతను పావులుగా వాడుకుంటూ వారిని చెడు వ్యసనాలకు బానిసలుగా చేసి చిల్లర వేషాలు వేయించేలా ఉసగొలుపుతున్నారన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు మాయమాటలు నమ్మి మోసపోయి నలుగురిలో అబాసపాలు కాకుండా జన్మనిచ్చిన తల్లి తండ్రుల మాట విని సమాజంలో మనుషులుగా బ్రతకాలని యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు గురు శేఖర్, రామాంజనేయులు, పోకల వెంకటయ్య, మహమ్మద్ రఫీ, జనసేన నాయకులు నవీన్ కుమార్, ఈశ్వర్ రెడ్డి, వంశీకృష్ణ, నాగరాజు నరసింహ, శ్రీనివాసులు, ఈశ్వర్, రవిశంకర్, రాహుల్, జోగి రాజేష్, సాయి, బ్రహ్మం నాయక్, బాలు నాయక్, కుమార్ నాయక్, సుధీర్ నాయక్, గోపాల్ నాయక్, గంగాధర్, గోస్, వెంకటేష్, జిటి కుమార్ పాల్గొన్నారు,


# బోయిల్ల శేషిరెడ్డి వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు తిథి భోజనం

కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలం, పెండ్లిమర్రి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బోయిల్ల శేషిరెడ్డి వర్ధంతి సందరరేగా పిడుగుపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం ఆయన కుమారుడు పాఠశాల ఉపాధ్యాయులు బోయిల్ల రామచంద్రారెడ్డి తిథి భోజనం ఏర్పాటు చేశారు. శేషిరెడ్డి పెండ్లిమర్రి పంచాయతీ సర్పంచ్ గా సుదీరకాలం పనిచేశారు. ఆయన మరణించి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందరరేగా విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పిఎస్.హెచ్ఎం. ముత్తుముల రామక ృషా?రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ముత్యాల భాగ్యమ్మ,వంట ఏజెన్సీ సాలమ్మ, రేవతి ఆయమ్మ , గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదలకు ఆర్థిక భరోసా.. ఎన్టీఆర్ భరోసా

### – సంక్షేమ పాలనే కూటమికీ శ్రీరామరక్ష – టిడిపి నేత రఘునాథ్ రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పేదలకు ఆర్థిక భరోసా.. ఎన్టీఆర్ భరోసా అని టిడిపి సీనియర్ నేత రఘునాథ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అమ్మగారిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు సామాజిక పెన్షన్ కానుక పంపిణీ చేశారు. ఈ సందరరేగా మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి సంక్షేమ పాలనే శ్రీరామరక్ష అన్నారు. ఎన్నికల్లో చెప్పిన సూపర్ సిక్స్ హామీలు.. ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారన్నారు. ఓ పక్క అభివ ృద్ధి, మరోవైపు ప్రజా సంక్షేమమే దిశగా పాలన సాగుతోందన్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ ప్రభుత్వ పాలన పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రామమునిరెడ్టి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, సొసైటీ ఛైర్మన్ రామాంజీ రెడ్డి, నాయకులు వేమాకుమార్, డక్కారమేష్, మహమ్మద్, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తులపై ప్రజల బాధ్యత

### స్వచ్ఛ తాగునీటిని ప్రారంభించిన ఎమ్మెల్యే వరద



రాజుపాళెం, మేజర్‌న్యూస్: అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రభుత్వం నిర్మిస్తున్న భవనాలు ఇతరఆస్తులనుసక్రమంగాఉపయోగించుకోవడం ప్రజల బాధ్యతని ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు బుధవారం వాసుదెవాపురం గ్రామంలో సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన స్వచ్ఛ తాగునీటి ప్లాంటును ఎమ్మెల్యే ప్రారంభించారు. మండల పరిషత్ 15వ ఫైనాన్స్ నిధులు రూ2.08 లక్షలతో ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు అనంతరం ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ అందజేశారు ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సౌకర్యాలు ఇతర ఆస్తులు ప్రజలకు చెందినవేనని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే అన్నారు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఎస్సీ కాలనీ వద్ద నుండి వర్షపు నీరు వెళ్లడం లేదని గ్రామం దగ్గరలో కల్వర్టులు ఏర్పాటు చేయాలని రామాలయం వద్ద భజన మందిరం నిర్మించాలని ప్రజలు కోరారు ప్రజలు అడిగిన అభివ ృద్ధి పనులను ఎమ్మెల్యే రామాలయం ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ వద్దకు వెళ్లి పరిశీలించారు వీలైనంత తొందరగా ప్రజలు తెలిపిన పనులు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామనాథరెడ్డి తహసిల్దార్ మనోహర్ రెడ్డి ఆర్డబ్ల్యూఎస్ డీఈ మోహన్ డిప్యూటీ ఎంపీడీవో ప్రతాప్ గ్రామ రెవెన్యూ అధికారి అశోక్ కుమార్ పంచాయతి కార్యదర్శి వినయ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయేశ్వరి గ్రామ టిడిపి నాయకుడు హరి వర్ధన్ రెడ్డి మండల టిడిపి అధ్యక్షులు కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి శ్రీనివాసులరెడ్డి వెంకటసుబ్బన్న దేవ సహాయం తదితరులు పాల్గొన్నారు

# నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరన



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడులో నేటి దినపత్రిక సూర్య నూతనంగా ఏర్పాటు చేసిన 2026వ సంవత్సర క్యాలెండర్ను మండల వైసీపీ నాయకులు సుధా రామకృష్ణారెడ్డి నారాయణ చిత్త రాజశేఖర్ రెడ్డి ఎగువ తంబళ్లపల్లె వైసిపి నాయకులు నారాయణరెడ్డి సిపిఐ నాయకులు సునీల్ ఆవిష్కరించారు. కలసపాడు లో బుధవారం నూతన సంవత్సర క్యాలెండర్ను సూర్య రిపోర్టర్ ఓసూరి రాజు ఆధ్వర్యంలో సూర్య పత్రిక క్యాలెండర్ను వారు ఆవిష్కరించారు. సందరరేగా వారు మాట్లాడుతూ అది తక్కువ కాలంలోనే సూర్యాపత్రిక ప్రజల మన్నలను పొందిందన్నారు.